www.bestsocialteacher.com

## 10వ తరగతి

# సాంఘిక శాస్త్రం

# ప్రశ్నల నిధి

**100 మార్కుల మోడల్**

**మే 2022**

DCEB STUDY MATERIAL
& Practice Papers



**జిల్లా ఉమ్మడి పరీక్షా విభాగం**

**విజయనగరం జిల్లా**

www.bestsocialteacher.com

# సాంఘిక శాస్త్రం

## 10వ తరగతి

# ప్రశ్నల నిధి 2022

**DCEB Board**

Sri.P.Brahmaji Rao,

DEO &Chairman, DCEB, Vizianagaram.

Sri.T. Sanyasi Raju,

Secretary, DCEB, Vizianagaram.

Sri.V. Rajesh, Subject Expert, Primary DCEB, Vizianagaram.

**Prepared by:**

Sri.G.Narasinga Rao, HM, ZPHS, Billalavalasa.

Sri.V.Adinarayana, HM, ZPHS, Zinnam.

Sri.K.Venkata Rao, SA(SS), MCHS, Kaspa, Vizianagaram.

Sri. V.Satyanarayana, SA(SS), ZPHS, Bondapalli.

Sri. K.V. Subba Rao, SA(SS), ZPHS, Gantyada.

Sri. Ch.Appala Naidu, SA(SS), ZPHS, Pedamajjipalem.

Sri. K.Eswara Rao, SA(SS), ZPHS, Jami.

Sri. N.Tirupathi Rao, SA(SS), ZPHS, Viyyampeta.

Sri. N.Ravi Sanyasi Rao, SA(SS), ZPHS, Kella.

Smt. Y.Ramalaxmi Punyavathi, SA(SS), ZPHS, Merakamudidam.


Sri. Sunkari Rambabu, SA(SS), ZPHS, Garudabilli.

## జిల్లా ఉమ్మడి పరీక్షా విభాగం

## విజయనగరం జిల్లా

# విషయ సూచిక


| వ.నెం. | విషయం | పేజి.నెం. |
|---|---|---|
| 1 | సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు సూచనలు | 4-5 |
| 2 | 2021-22 విద్యా సంవత్సరానికి గాను తొలగించబడిన పాఠ్యాంశాలు | 6 |
| 3 | SCERT వారిచే విడుదల చేయబడిన మాదిరి ప్రశ్నాపత్రం మరియు జవాబు పత్రం | 7-22 |
| 4 | ప్రశ్నల నిధి<br>ఎ) పాఠ్యాంశం వారీ ప్రశ్నల నిధి<br>బి) పట మరియు సమాచార నైపుణ్యాలపై ప్రశ్నల నిధి | 23-55<br>56-83 |
| 5 | ముఖ్యమైన చిత్రాలు<br>నినాదాలు<br>ముఖ్యమైన పదవులు - వ్యక్తులు | 84-85 |

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ మిత్రులకు & విద్యార్థులకు సూచనలు

2021-22 విద్యా సంవత్సరమునకు గాను 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రమును బోధిస్తున్న ఉపాధ్యాయులకు మా హృదయ పూర్వక నమస్కారాలు మరియు 2022 మే లో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జిల్లా ఉమ్మడి పరీక్షా విభాగం మరియు విషయ నిపుణులు తరుపున శుభాశీస్సులు.

10వ తరగతి అనేది పాఠశాలను వదిలి పెట్టే చివరి మెట్టు. పరీక్షను పోరాటంలా భావించే తొలి మెట్టు. ఇక్కడే ఏ విద్యార్థినీ విద్యార్థికైనా తన మీద తనకు నమ్మకం కలగాలి, పరీక్షకు చిరు నవ్వుతో నిండైన ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలి. పరీక్షల్లో ప్రశ్నలు ఎలా ఎదురైనా రాయగలమనే నమ్మకాన్ని విద్యార్థులలో కలిగించాలి. సృజనాత్మకముగా సమాధానాలు వ్రాసేలా విద్యార్థులకు తర్ఫీదును ఇవ్వాలి. దీనికి గాను మనమంతా కొన్ని నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాల్సి ఉన్నది. అవి:

1. ఆరు విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సంబంధిత బోధించాల్సిన పాఠ్య విషయాల నుండి ప్రశ్నల నిధిని తయారు చేసుకోవాలి.
2. ఖచ్చితముగా 100%, ఈ సంవత్సరం జరగబోయే పబ్లిక్ పరీక్షలలో సిలబస్ లో ఉంచబడిన పాఠ్యాంశాలపైనే ప్రశ్నలు వస్తాయి. సిలబస్ నుండి తొలగించబడిన పాఠ్యాంశాల నుండి నిస్సందేహంగా ప్రశ్నలు రావని మనం గ్రహించాలి. ఈ దిశగా విద్యార్థులను సమాయత్తపరచాలి.
3. సిలబస్ లో తొలగించబడిన పాఠ్యాంశాలను దిగువ పేర్కొనడం జరిగింది. దీనిని గమనించి తదనుగుణంగా విద్యార్థులను సమాయత్తం చేయాలి.
4. పటనైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు, పట్టికలు మొదలగు వాటిని విద్యార్థులచే ప్రతీ రోజు Practice చేయించి C,D గ్రేడు విద్యార్థుల ఉత్తీర్ణతకు, A,B గ్రేడు విద్యార్థులకు 10/10 సాధనకు కృషి చేయాలి.

ముఖ్యంగా C,D గ్రేడు విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులు అగుటకు ఖచ్చితంగా దృష్టిలో ఉంచుకోవలసిన అంశాలు...

- సమాచార నైపుణ్యాలు మరియు పటనైపుణ్యాలను ఖచ్చితంగా practice చేయించగలిగితే 30 మార్కులను సాధింపచేయవచ్చు.
- 1 వ మరియు 13, 14 వ పాఠాలపై అధిక తర్ఫీదును ఇవ్వాలి.
- ఒక మార్కు, రెండు మార్కుల ప్రశ్నలపై దృష్టి కేంద్రీకరించాలి.
- ఈ మెటీరియల్ లో ఇచ్చిన చిత్రాలు, నినాదాలు, ప్రముఖ వ్యక్తులపై ప్రాక్టీస్ చేయాలి.

5. 2022 "మే" నెలలో జరగబోయే పరీక్షలలో ఎక్కువుగా పాఠ్యపుస్తకంలో ఉండే ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. విద్యాప్రమాణాల భారత్వం ప్రకారం పరీక్షా పత్రం వుంటుంది. ఎట్టి పరిస్థితులలోనూ పాఠ్యాంశాల వారీ భారత్వం ఉండదు అనే విషయాన్ని గమనించి, విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

DCEB VIZIANAGARAM

6. **పట గుర్తింపుకు సంబంధించిన 33వ ప్రశ్నలో భారతదేశ పటములో i నుండి iv గాని, v నుండి viii గాని పాయింట్స్ ను గుర్తించాలి. అదేవిధంగా ప్రపంచ పటములో కూడా i నుండి iv గాని, v నుండి viii గాని పాయింట్స్ ను గుర్తించాలి. పట గుర్తింపు పెన్సిల్ తో గాని, పెన్ను తో గాని గుర్తించవచ్చు.**
7. ముఖ్యంగా ఈ సంవత్సరం జరగబోయే పరీక్షల్లో పేపర్-1, పేపర్-2 లు అనేవి ఉండవు. మొత్తం 100 మార్కులకు ఒకటే పేపర్ వుంటుంది.
8. పరీక్ష పత్రంలో ప్రశ్నల వివరాలు:

| ప్రశ్నల రకం | సంఖ్య | మార్కులు |
|---|---|---|
| 1 మార్కు ప్రశ్నలు | 12 | 12 |
| 2 మార్కుల ప్రశ్నలు | 8 | 16 |
| 4 మార్కుల ప్రశ్నలు | 8 | 32 |
| 8 మార్కుల ప్రశ్నలు | 5 | 40 |
| మొత్తం | 33 | 100 |

9. ఇంత వరకు మనం వ్యాసరూప సమాధాన ప్రశ్నలను 4 మార్కులను దృష్టిలో పెట్టుకొని Study Material **గాని నోట్స్ గాని తయారు చేసుకున్నాం.** సుమారుగా ఇంత వరకు 4 మార్కుల కొరకు ఇవ్వబడిన ప్రశ్నలే 8 మార్కులకు ఇవ్వబడవచ్చు. కావున ఉపాధ్యాయ మిత్రులంతా ఈ విషయాన్ని గ్రహించి విద్యార్థులంతా సంబంధిత ప్రశ్నలకు విపులముగా సమాధానాలు వ్రాసేటట్లు సుమారుగా 8 వాక్యాలు గాని అంతకు మించి గాని వ్రాసేటట్లు విద్యార్థులకు తర్ఫీదునివ్వాలి.
10. SCERT వారిచే గాని, DCEB వారిచే గాని పంపిణీ చేయబడిన మాదిరి ప్రశ్నా పత్రాలు కేవలం ఒక అవగాహనకు మాత్రమే ఇవ్వబడ్డాయి.
11. ప్రశ్నల స్వభావం అర్థం చేసుకొనుటకు మరియు మాదిరి నమూనా ప్రశ్నలను సొంతగా తయారుచేసుకొనుటకు ఈ మాదిరి ప్రశ్నా పత్రాలు ఉపయోగపడతాయని ఆశిస్తున్నాం.
12. 2022 మార్చి 1 నుండి 2022 ఏప్రిల్ 30 వరకు 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. దీని కొరకు మన సాంఘిక శాస్త్రంలో గల పాఠాలను మూడు భాగాలుగా విభజించి, వానిపై ప్రస్తుత మోడల్ కు అనుగుణంగా మూడు పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ దిశగా మనం విద్యార్థులను తయారుచేయవలసి వుంది.

| పరీక్ష | పాఠాలు | పరీక్షా తేది |
|---|---|---|
| 1 | 1,2, మరియు 13,14 | |
| 2 | 3, 4,5 మరియు 16, 17 | |
| 3 | 6, 10, 11 మరియు 18, 19, 20 | |

DCEB VIZIANAGARAM

2021-22 విద్యా సంవత్సరానికి గాను

# తొలగించబడిన పాఠ్యాంశాలు

7. People and Settlement

   ( ప్రజలు- నివాసప్రాంతాలు )

8. People and Migration

   ( ప్రజలు- వలసలు )

9. Rampur: A Village Economy

   ( రాంపురం: గ్రామ ఆర్థిక వ్యవస్థ )

12. Sustainable Development with Equity

   ( సమానత – సుస్థిర అభివృద్ధి )

15. National Liberation Movements in colonies

   ( వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు )

21. Social Movements in Our Times

   ( సమకాలీన సామాజిక ఉద్యమాలు )

22. Citizens and the Government

   ( పౌరులు, ప్రభుత్వాలు )

DCEB VIZIANAGARAM

21T & 22T

# సంగ్రహణాత్మక మదింపు: మే 2022

## సాంఘిక శాస్త్రం పేపర్ – I & II (తెలుగు మీడియం)

## మాదిరి ప్రశ్నా పత్రం & సమాధానాలు released by AP-SCERT

| తరగతి:10 | (గరిష్ట మార్కులు:100 ) | సమయం: 3.15 గం. |
|---|---|---|

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 నిముషాలు, జవాబులు రాయడానికి 3.00 గం. సమయం కేటాయించబడింది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలను సమాధానపత్రాలలో రాయండి.
3. ఈ ప్రశ్నపత్రంలో మొత్తం 4 విభాగాలు (సెక్షన్ లు) ఉంటాయి.
4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా రాయాలి.
5. సెక్షన్-4 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

### *సెక్షన్- I*

గమనిక: **1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.**

**2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు** 12 x 1 = 12

1. భారతదేశం యొక్క ఏదైనా రెండు ప్రధాన భూ స్వరూపాల పేర్లను తెలపండి.

**జవాబు**1 :. హిమాలయాలు 2. గంగా 3 సింధూ మైదానం –. ద్వీపకల్ప పీఠభూమి 4. తీరప్రాంత మైదానాలు 5. ఎడారి ప్రాంతం 6. దీవులు

ఒక్కొక్క భూస్వరూప)ానికి ½ మార్కు చొప్పున ఏవైనా రెండు భూస్వరూపాలకు (మార్కు 1

2. తప్పుగా జతపరచబడిన దానిని గుర్తించండి.
   - ప్రాథమిక రంగము గనులు –
   - ద్వితీయ రంగము మత్స్య పరిశ్రమ –
   - తృతీయ రంగము బ్యాంకులు –

**జవాబు** :ద్వితీయ రంగము మత్స్య పరిశ్రమ –

3. మొదటి జతలోని అంశాల మధ్యగల సంబంధం ఆధారంగా రెండవ జతలోని ఖాళీని పూరించండి.

భారతదేశపు ఉత్తర భాగము : భారతదేశపు దక్షిణ భాగము : : సమశీతోష్ణ మండలం :____________

జవాబు :ఉష్ణ మండలము

4. సింధూనది యొక్క ఏవైనా రెండు ఉపనదుల పేర్లను తెలపండి.

**జవాబు** :జీలంచీన ,ాబ్సట్ల ,బియాస్ ,రావి ,జ్

ఒక్కొక్క ఉపనదికి)½ మార్కు చొప్పున ఏవైనా రెండు ఉపనదులకు (మార్కు 1

5. .జనాభా లెక్కలననుసరించి క్రింది వానిని జతపరచండి 2011

| రాష్ట్రము | | జనసాంద్రత |
|---|---|---|
| i) బీహార్ | ( ) | a)308 |





DCEB VIZIANAGARAM

ii) అరుణాచల్ ప్రదేశ్ ( )b)1106

iii) ఆంధ్రప్రదేశ్ ( )c)17

**జవాబు :**i – b ; ii – c ; iii – a

6. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మొదటిగా ప్రారంభింపబడిన రాష్ట్రము ____________

**జవాబు :**తమిళనాడు

7. I.L.O. ను విస్తరించండి .

జవాబు :అంతర్జాతీయ కార్మిక సంఘం

8. యు.అనుభవంతో స్ఫూర్తి పొందిన ఇద్దరు భారతీయ నాయకుల పేర్లను తెలపండి .ఆర్ .యస్ .యస్ .

**జవాబు :**యంరాయ్ .యన్ ., ఠాగూర్, నెహ్రూ

ఒక్కొక్క నాయకునికి)½ మార్కు చొప్పున ఎవరైనా ఇద్దరు నాయకులకు (మార్కు 1

9. క్రిందివానిలో గాంధీజీతో సంబంధం లేనిది

- శాంతిని కోరుతూ అడాల్ఫ్ హిట్లర్ కి లేఖ రాయడం
- క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించడం
- స్వతంత్ర భారతదేశం యొక్క తొలి గణతంత్ర దినం నాడు నిరాహార దీక్షలో గడుపుట

జవాబు :స్వతంత్ర భారతదేశం యొక్క తొలి గణతంత్ర దినం నాడు నిరాహార దీక్షలో గడుపుట

10. హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ఏ పార్టీ, ఏ రాష్ట్రంలో మొదలు పెట్టింది?

**జవాబు:** హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ, తమిళనాడు రాష్ట్రంలో మొదలు పెట్టింది.

11. క్రింది సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నకు జవాబునివ్వండి.

| బ్రిటిష్ రాజు | భారతదేశ అధ్యక్షుడు |
|---|---|
| – వారసత్వంగా వస్తారు<br>– నిర్దిష్ట పదవీకాలం లేదు | – ఎన్నికల ద్వారా వస్తారు<br>– 5 సంవత్సరాల పదవీకాలం |

ప్రశ్నగా ఎందుకు పిలుస్తారు "గణతంత్రం" భారతదేశాన్ని :?

జవాబు :భారతదేశ అధ్యక్ష పదవి వారసత్వం కాదు సంవత్సరాల పదవీకాలానికి 5 ప్రజలు పరోక్ష ఎన్నిక ద్వారా అధ్యక్షుడిని . .ఎన్నుకుంటారు

12. రష్యాదేశం విస్తరించి ఉన్న రెండు ఖండాల పేర్లను తెలపండి.

**జవాబు :**యూరప్, ఆసియా.

## *సెక్షన్- II*

గమనిక: **1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.**

**2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు** 8 x 2 = 16

13. ఉపరితల వాయుప్రవాహం శీతోష్ణస్థితిని ఏవిధంగా ప్రభావితం చేస్తుంది?

**జవాబు**1 :. ఉపరితల వాయుప్రవాహాలను జెట్ ప్రవాహాలు అంటారు .$25^0$ ఉత్తర అక్షాంశం వద్ద తూర్పు జెట్ ప్రవాహం ఏర్పడుతుంది .

2. ఇటువంటి జెట్ ప్రవాహం వల్ల చుట్టూ ఉన్న ఉష్ణోగ్రత చల్లబడుతుంది యొక్క చల్లబరిచే ప్రక్రియ వల్ల (ప్రవాహం) తూర్పు జెట్ స్ట్రీం .

అక్కడ ఉన్న మేఘాలు వర్షిస◌ాతాయి .

14. తుంగభద్ర నదీ జలాలను పంచుకునే రాష్ట్రాల పేర్లను తెలపండి.

**జవాబు:** కర్నాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్

15. భారతదేశంలో జనాభా విస్ఫోటనమునకు గల కారణాలను తెలపండి.



DCEB VIZIANAGARAM

**జవాబు**1 :. వైద్య సౌకర్యాలు అభివృద్ధి చెందడం వల్ల మరణాల రేటు తగ్గింది.

2. బాల్య వివాహాల వల్ల జనాభా పెరుగుతుంది

3. నిరక్షరాస్యత వలన ప్రజలు కుటుంబ నియంత్రణకు ఇష్టపడటం లేదు.

4. పేదరికం వలన తల్లిదండ్రులు ఎక్కువ మంది పిల్లలను కంటే సంపాదన పెరుగుతుందని భావిస్తున్నారు.

సరియైన ఏవైనా ఇతర కారణాలను .మార్కులు 2 మార్కు చొప్పున ఏవైనా రెండు కారణాలకు 1 ఒక్కొక్క కారణానికి)పరిగణనలోకి తీసుకోండి(

16. .వ్యాఖ్యానించండి – "యుద్ధంలో గెలిచిన దేశాలు కూడా దెబ్బతింటాయి"

**జవాబు**1 :. యుద్ధంలో గెలిచిన దేశాల సైనికులలో కొంతమందైనా చనిపోతారు.

2. గెలిచిన దేశాలు యుద్ధం కోసం చాలా ఖర్చు పెట్టవలసి వస్తుంది.

3. యుద్ధ సమయంలో గెలిచిన దేశాలలోని అనేక కర్మాగారాలు, గనులు దెబ్బతినవచ్చు.

4. యుద్ధారంగానికి ఆహారాన్ని తరలించడం వలన దేశంలో ఆహారకొరత ఏర్పడవచ్చు.

సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగణనలోకి .మార్కులు 2 మార్కు చొప్పున ఏవైనా రెండు పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి)(తీసుకోండి

17. ప్రాంతంలో భారత ప్రభుత్వం విదే 1991శీ వ్యాపారము, పెట్టుబడులపై గల పరిమితులను ఎందుకు తొలగించింది?

**జవాబు**1 :. భారతీయ ఉత్పత్తిదారులు ప్రపంచవ్యాప్త ఉత్పత్తిదారులతో పోటీ పడాల్సిన సమయం వచ్చిందని ప్రభుత్వం నిర్ణయించింది.

2. పోటీ ఫలితంగా దేశంలోని ఉత్పత్తిదారులు తమ నాణ్యతను మెరుగుపరచుకోవలసి ఉంటుంది కాబట్టి వాటి పనితీరు మెరుగు అవుతుందని భావించారు.

3. విదేశీ వ్యాపారము, పెట్టుబడులపై గల పరిమితులను తొలగించడానికి బలమైన అంతర్జాతీయ సంస్థలు మద్దతు ఇచ్చాయి.

సరియైన ఏవైనా ఇతర పాయింట్లను పరిగ .మార్కులు 2 మార్కు చొప్పున ఏవైనా రెండు పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి)ణనలోకి తీసుకోండి(

18. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపే ఏవైనా రెండు నినాదాలను రాయండి.

**జవాబు**1 :. నోటు కోసం ఓటు ప్రజాస్వామ్యానికి చేటు –

2. నిజాయితీగా వేసిన ఓటు నిజమైన అభివృద్ధికి చోటు –


3. స్వేచ్ఛగా వేసిన ఓట్లు స్వచ్ఛమైన పాలనకు మెట్లు –

1 ఒక్కొక్క నినాదానికి)మార్కు చొప్పున ఏవైనా రెండు నినాదాలకు సరియైన ఏవైనా ఇతర నినాదాలను పరిగణనలోకి .మార్కులు 2 (తీసుకోండి

DCEB VIZIANAGARAM

19. క్రింది సమాచారాన్ని బార్ గ్రాఫ్ .చూపండి ( చిత్తు పటం లో)

1951 భారత రాజ్యాంగం"– సార్లు 7 దశాబ్దంలో 60, 1961 – ".సార్లు సవరించబడింది 15 దశాబ్దంలో 70




20. క్రింది దేశాలను తూర్పు నుండి పడమరకు అమర్చండి.

అమెరికా, రష్యా, బ్రిటన్, జపాన్

**జవాబు:** జపాన్, రష్యా, బ్రిటన్, అమెరికా

*సెక్షన్- III*

**గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.**

**2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు** 8 x 4 = 32

21. దక్కన్ పీఠభూమి సరిహద్దులను తెలపండి.

**జవాబు**1 :. సాత్పురా పర్వతాలు దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దుగా ఉన్నాయి.

2. దక్షిణ సరిహద్దుగా నీలగిరి పర్వతాలు ఉన్నాయి.

3. తూర్పు సరిహద్దుగా తూర్పు కనుమలు ఉన్నాయి.

4. పశ్చిమ సరిహద్దుగా పశ్చిమ కనుమలు ఉన్నాయి.

22. వాతావరణము, శీతోష్ణస్థితుల బేధమేమి?

**జవాబు:** వాతావరణం:శీతోష్ణస్థితి ల మధ్య తేడాలు ,

DCEB VIZIANAGA

| వాతావరణం | శీతోష్ణస్థితి |
| --- | --- |
| ఏదైనా ఒక ప్రాంతంలో, ఏదైనా ఒక సమయంలో అప్పుడు ఉండే పరిస్థితులను వాతావరణం అంటారు. | ఒక విశాల ప్రాంతంలో కనీసం ముప్పై సంవత్సరాల పాటు కనబరిచే వాతావరణ పరిస్థితులను ఆధారంగా చేసుకుని, ఆ ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు ఎటువంటి క్రమాన్ని కనబరుస్తాయో అంచనా వేయడం జరుగుతుంది. ఈ విధంగా అంచనా వేసిన వాతావరణ పరిస్థితులను శీతోష్ణస్థితి అంటారు. |
| తక్కువ సమయంలో వాతావరణ పరిస్థితులు మారుతూ ఉంటాయి. ఉదాహరణకు ఉదయం బాగా వేడిగా ఉండవచ్చు. మరికొద్దిసేపటిలోనే వర్షం పడవచ్చు. | ఒక సంవత్సరానికి, ఇంకొక సంవత్సరానికి వాతావరణంలో కొద్దిగా మార్పులు చోటుచేసుకున్నా మొత్తం మీద శీతోష్ణస్థితిలో ఏర్పడే క్రమం మారదు. |
| వాతావరణం ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజించరు. | శీతోష్ణస్థితి ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజిస్తారు. |
| వాతావరణం లో ముఖ్యమైన అంశాలు : ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, గాలివేగం, గాలిలో తేమ, వర్షపాతం | శీతోష్ణస్థితిలో ముఖ్యమైన అంశాలు : ఉష్ణోగ్రత, వర్షపాతం. |

మార్కులు చొప్పున ఏవైనా 2 ఒక్కొక్క తేడా కి)రెండు తేడాలకు సరియైన ఏవైనా ఇతర తేడాలను పరిగణనలోకి .మార్కులు 4 (తీసుకోండి

DCEB VIZIANAGARAM

23. తీవ్ర ఆర్థిక మాంద్యం యొక్క ఫలితాలను పేర్కొనండి.

**జవాబు**1 :. 1929— .మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా గిరాకి పడిపోవటం వల్ల ధరలు పడిపోయి ఆర్థిక పరిస్థితి క్షీణించింది 1939 .దీన్నే తీవ్ర ఆర్థిక మాంద్యం అంటారు

2. గిరాకీ తగ్గటంతో ధరలు పడిపోయాయి.

3. దీంతో నష్టాలు వచ్చిన కర్మాగారాలు మూతపడ్డాయి.అనేకమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు ,

4. మరికొన్ని కర్మాగారాలకు లాభాలు బాగా తగ్గడం వలన.కార్మికుల వేతనాలను తగ్గించాయి ,

5. ఉద్యోగాలు కోల్పోవడం వల్ల.గిరాకీ మరింత తగ్గింది .వేతనాలు తగ్గడం వలన ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది ,

6 ఈ చక్రీయ పరిణామాల వల్ల .పెద్ద ఎత్తున నిరుద్యోగం ప్రభుత్వాలు ,నిజమైన ఆదాయాలు తగ్గి ప్రపంచ వ్యాప్తంగా సాధారణ ప్రజలు , .కూడా ప్రభావితం అయ్యాయి

సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) (పరిగణనలోకి తీసుకోండి

24. విధాన పక్షపాతం )Policy Paralysis) అని దేనిని పిలుస్తారు? వివరించండి.

**జవాబు**1 . :. కొన్ని సందర్భాలలో ఏ ఒక్క పార్టీ కూడా సగం కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకోలేదు అలాంటి సందర్భాలలో రెండు లేదా . ఇటువంటి ప్రభుత్వ .అంతకంటే ఎక్కువ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది ాలను సంకీర్ణ ప్రభుత్వాలు అంటారు.

2. దీనర్థం అనేక పార్టీల రాజకీయ సిద్ధాంతాలను, కార్యక్రమాలను కలుపుకొని దాంతో ఏ ఒక్క .రావలసి వచ్చేది "కనీస ఒప్పందాలకు" .పార్టీ తన పూర్తి పంథాను కొనసాగించటానికి వీలులేక కొంతవరకు తగ్గించుకోవలసి వచ్చేది

3. చిన్న పార్టీలు కూడా తమ మద్దతు ఉపసంహరించుకుంటే ప్రభుత్వం పడిపోతుంది కాబట్టి ఎక్కువ ప్రయోజనాలు రాబట్టుకోటానికి ప్రయత్నించాయి.

4. కొన్నిసార్లు దీనివల్ల విధాన పక్షపాతం కూడా సంభవించేది అంటే ఏదో ఒక భాగస్వామి మద్దతు ఉపసంహరించుకుంటుందన్న . భయంతో తీవ్ర మార్పులను తెచ్చే విధానాలను అమలు చేయటానికి సంకీర్ణ ప్రభుత్వం భయపడేది.

సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) (పరిగణనలోకి తీసుకోండి

25. స్వాతంత్ర్యం అనంతరం తొలి .సంవత్సరాలలో భారతదేశం సాధించిన విజయాలను తెలపండి 30

**జవాబు**1 :. స్థిరమైన ప్రజస్వామ్యం నెలకొల్పబడింది.

2. భిన్న ప్రయోజనాలు కలిగిన పార్టీలతో పోటీతో కూడిన బహుళపార్టీ వ్యవస్థ క్రమేపీ రూపొందటం అన్నది నిజమైన విజయంగా పేర్కొనాలి.

3.భారతదేశంలో క్రమం తప్పకుండా, భయంలేని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగటమే కాకుండా ప్రభుత్వాలు, నాయకులు మార్పుకి లోనయ్యారు.

4. భారత రాజ్యాంగం పౌరహక్కులను ఇవ్వటమే కాకుండా వాటిని కాపాడటానికి వ్యవస్థాగత నిర్మాణం కూడా రూపొందించింది.

5. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, కంట్రోలర్ & ఆడిటర్ జనరల్ వంటి స్వతంత్ర వ్యవస్థాగత ఏర్పాట్లతో భారతదేశం చక్కని సంస్థాగత చట్రాన్ని ఏర్పరిచింది .

6. పాలనాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించటం కూడా గొప్ప విజయమనే చెప్పుకోవాలి.

7. సైనిక దళాలపై పౌర నియంత్రణను ఏర్పరచటం మరొక ముఖ్యమైన విషయం .

8. ఐక్యతను, దేశ సమగ్రతను కాపాడి, నిలపటంలో కూడా భారతదేశం విజయవంతం అయ్యింది.

9. ఆర్థిక లక్ష్యాల విషయంలో ప్రణాళికా సంఘాన్ని నెలకొల్పటం, సమతుల ప్రాంతీయ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవటం అన్న అంశాలు చెప్పుకోదగినవి.



DCEB VIZIANAGARAM

10. సమాజంలోని ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల పట్ల నిజమైన శ్రద్ధ కనబరిచారు .

11. ఆహారం కోసం ఇతరులపై ఆధారపడిన స్థితి నుంచి కాలక్రమంలో ఆహార స్వయం సమృద్ధిని సాధించిన స్థితికి దేశం చేరుకుంది.

12. ఇది పరిశ్రమలకు చక్కని పునాదిగా నిలచింది .

సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) (పరిగణనలోకి తీసుకోండి

26. జాతీయోద్యమంలో సుభాష్ చంద్రబోస్ పాత్రను ప్రశంసించండి.

**జవాబు**1 :.సుభాష్ చంద్రబోస్ గొప్ప దేశభక్తుడు.అందుకే తన ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటిష్ వారితో పోరాడడానికి సిద్ధపడ్డాడు .

2. అతను గొప్ప దౌత్యవేత్త.అందుకే బ్రిటిష్ వారితో యుద్ధం చేయడానికి జపాను సహాయం పొందగలిగాడు .

3. అతడు గొప్ప తెలివైన వ్యక్తి యుద్ధంలో జపాను వారికి పట్టుబడ్డ బ్రిటిష్ సైన్యంలోని భారతీయ సైనికులను భారత జాతీయ సైన్యంలో . .చేరేటట్లు ప్రేరేపించాడు

4. అతడు గొప్ప ధైర్యశాలిఅందుక .ే బ్రిటిష్ వారి కళ్లుగప్పి భారతదేశం నుండి తప్పించుకొని జర్మనీకి, తరువాత జపాన్ కు వెళ్లగలిగాడు .

ఒక్కొక)ొక్ పాయింట్ కి సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 1 (పరిగణనలోకి తీసుకోండి

27. క్రింది సమాచారం ఆధారంగా మీ పరిశీలనలను తెల్పండి.

| ఆయా రంగాలలో ఉపాధి పొందుతున్న కార్మికుల శాతం. | | | |
|---|---|---|---|
| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |

1) .ఏళ్ల తర్వాత కూడా ఉపాధి కల్పనలో వ్యవసాయ రంగమే ప్రధానపాత్ర పోషిస్తుంది 37


2) వ్యవసాయ రంగం యొక్క వాటా 74% నుంచి 53% కి తగ్గినా ఇంకా ఈ రంగమే ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్నది .

3పరిశ్రమల రంగం (లో ఉపాధి పొందుతున్నవారు 11% నుంచి 22% కి పెరిగారు .అంటే రెట్టింపు అయ్యారు .

4) ఉపాధి కల్పనలో సేవల రంగం యొక్క వాటా 15% నుంచి 25%కి పెరిగిందిఅంటే సు .మారుగా రెట్టింపు అయింది.

సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా నాలుగు పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) (పరిగణనలోకి తీసుకోండి

28. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.




i) పీడనానికీ, పవనాలకు మధ్య గల సంబంధాన్ని తెలపండి?

**జవాబు:** పవనాలు అధిక పీడన ప్రాంతం నుండి అల్ప పీడన ప్రాంతానికి వీస్తాయి.

ii) భారతదేశంలో వీచే రెండు ఋతుపవనాలను తెలపండి వీటిలో దేశపు అత్యధిక సాంవత్సరిక వర్షపాతానికి . కారణమయ్యే ఋతుపవనమేది?

**జవాబు:** నైరుతి ఋతుపవనాలు, ఈశాన్య ఋతుపవనాలు అనే రెండు (తిరోగమన ఋతుపవనాలు) ఋతుపవనాలు భారతదేశంలో వీస్తాయి వీటిలో నైరుతి ఋతుపవనాల .వలన అత్యధిక సాంవత్సరిక వర్షపాతం కలుగుతుంది.

## *సెక్షన్- IV*

గమనిక: **1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.**

**2. ప్రతీ ప్రశ్నకూ అంతర్గత ఎంపిక కలదు. వాటి నుండి ఒకటి ఎంపిక చేసుకొని రాయవలెను.**

**3. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు** 5 x 8 = 40

DCEB VIZIANAGARAM

29. ఎ) “2013 జాతీయ ఆహార భద్రతా చట్టం.గురించి వివరించండి ”

**జవాబు:** 1) జాతీయ ఆహారభద్ (పార్లమెంట్) లో భారత ప్రభుత్వం 2013రత చట్టాన్ని చేసింది.

2) ప్రజలకు ఉన్న ఆహారాన్ని పొందే హక్కును చట్టబద్ధత కల్పించింది.

3) భారతదేశంలోని మూడింట రెండు వంతుల జనాభాకు ఇది వర్తిస్తుంది.

4) తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలలోని ప్రతి వ్యక్తికీ నెలకి సబ్సిడీ ధరకు కిలోల ఆహారధాన్యాలు అందుతాయి 5

5) పేదవాళ్ళల్లో అత్యంత పేదలకు నెలకు .కిలోలు ఇవ్వాలి 35

6) కొన్ని సంవత్సరాల పాటు కేంద్రప్రభుత్వం బియ్యం3 చిరుధాన్యాలు వరసగా ,గోధుమ ,,2,రూపాయలకు అందిస్తుంది 1

7) ఈ చట్టం ప్రకారం అవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా పట్టణ జనాభా ,శాతానికి 75లో శాతానికి 50

ప్రజా పంపిణీ వవస్థ నుండి ఆహార ధాన్యాలను కొనుగోలు చేసే హక్కు ఉంది.

8) ప్రభుత్వం ఆహార ధాన్యాలను అందించే పరిస్థితిలో లేకపోతే ప్రజలు వాటిని కొనుక్కోవటానికి నగదు ఇవ్వాలి.

9) ఈ చట్టం ప్రకారం గర్భిణీ స్త్రీలకూ1 అంగన్ వాడీకి వచ్చే ,పాలిచ్చే తల్లులకు ,- బడికి ,సంవత్సరాల పిల్లలకు 6

వచ్చే 6- 14 సంవత్సరాల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టాలి.

**సరియైన ఏవైనా .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) ఇతర పాయింట్లను పరిగణనలోకి తీసుకోండి(**

**(లేదా)**

బి) భారతదేశం పై శీతోష్ణస్థితి మార్పుల ప్రభావాన్ని గురించి వివరించండి.

**జవాబు**1 :. ప్రస్తుతం "సగటు ఉష్ణోగ్రతలు"$2^0$ సెంటీగ్రేడులు పెరుగుతున్నాయి వచ్చే శతాబ్దం ,ఇది చాలా తక్కువలా అనిపించినా . .ఆరంభం నాటికి దీని కారణంగా సముద్ర మట్టం ఒక మీటరు పెరుగుతుంది

2. సముద్ర మట్టం పెరగడం వల్ల సముద్ర తీర ప్రాంతాలు ప్రభావితం అవుతాయి కోట్లాది మందిని ఇతర ప్రాంతాలకు తరలించాల్సి . .వస్తుంది వీళ్ళు తమ జీవనోపాధిని కోల్పోతారు.

3. గ్రామీణ 200 ప్రాంతం అతలాకుతలం కావటంతో పని వెతుక్కుంటూ "సుందర్ బన్" లో 2009 తుఫాను కారణంగా "ఐలా" .అనే ప్రాంతానికి వలస వచ్చారు "నోనడంగా" లోని "కోల్ కతా" కుటుంబాలు

4. వర్షపాతం రీతిలో చాలా మార్పులు రావచ్చుకొన్ని ప్రాంతా .లలో వర్షపాతం చాలా ఎక్కువగా ఉంటే కొన్ని ప్రాంతాలు వర్షాభావానికి , ప్రజల జీవనోపాధులు ,దీనివల్ల వ్యవసాయమూ .కరువులు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది ,అంటే వరదలు .గురికావచ్చు .ప్రభావితమౌతాయి

5. హిమాలయాలలోని హిమపర్వతాలు వేగంగా కరగటం వల్ల చేపల ఆవాసప్రాంతం ప్రభావితమయ్యి మంచి నీటి చేపలు పట్టేవాళ్ళ జీవనోపాధులు ప్రభావితమౌతాయి.

6. వాతావరణ మార్పు అన్నది ప్రపంచస్థాయిలో జరుగుతుంది .కాబట్టి దానివల్ల మనమందరం ప్రభావితమౌతాం .

7. పెద్ద పెద్ద పట్టణాలలో ఉన్న ప్రజలు వాయుకాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులకు లోనవుతున్నారు.

8. తీవ్రమైన వాతావరణ పరిస్థితులు అంటే భూగోళం వేడెక్కడం వంటి పరిస్థితులు ఏర్పడతాయి.

**సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) (పరిగణనలోకి తీసుకోండి**

30. ఎ) ఆర్థిక మాంద్యం తరువాత జర్మనీ పరిస్థితిని హిట్లర్ తెలివిగా త"నకు అనుకూలంగా వాడుకున్నాడు ఈ వ్యాఖ్యతో మీరు – " ఏకీభవిస్తారా? మీ జవాబును సమర్ధించుకోండి.

**జవాబు:**1 . నేను ఈ వ్యాఖ్యతో ఏకీభవిస్తాను ఎందుకంటే .



DCEB VIZIANAGARAM

1. తీవ్ర మాంద్యం వల్ల అన్నిటి కంటే ఎక్కువగా జర్మనీ దేశం ఎక్కువగా ప్రభావితమైంది.1932 నాటికి పారిశ్రామిక ఉత్పత్తి 1929 తో పోలిస్తే .శాతానికి పడిపోయింది 40

2.. కార్మికులు ఉపాధి కోల్పోయారు లేదా వేతనాలు తగ్గాయి .లక్షలకు చేరింది 60 నిరుద్యోగుల సంఖ్య .

3. కరెన్సీ విలువ కోల్పోవటంతో మధ్యతరగతి ప్రజలుప్ ,రత్యేకించి ఉద్యోగస్తులుపింఛను ,దార్ల పొదుపులు కరిగిపోసాగాయి.

4. వ్యాపారాలు దెబ్బతినడంతో చిన్న వ్యాపారస్తులు పెద్ద .స్వయం ఉపాధిలో ఉన్నవాళ్ళు ఎన్నో కష్టాలకు లోనయ్యారు ,రిటేలు వర్తకులు , వ్యాపారస్తులు సంక్షోభంలో ఉన్నారువ్య .వసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవటం వల్ల రైతాంగంలో అధిక భాగం ప్రభావితమయింది.

5. రాజకీయ అస్థిరత్వంతో ప్రభుత్వంతరువాత ప ,రభుత్వాలు కుప్పకూలిపోయి స్థిరమైన పాలన లేకుండా పోయింది.

6. పై పరిస్థితులను హిట్లర్ తమకు అనుకూలంగా మలచుకున్నాడు జర్మన్ ప్రజలు దేశాన్ని .అతడు శక్తివంతమైన ఉపన్యాసకుడు . .పునర్నిర్మించగలడని నమ్మారు

7. ఒక బలమైన దేశాన్ని నిర్మిస్తానని జర్మనీ ప్రజల గౌరవాన్ని తిరిగి నిలబెడతానని ,వర్సయిల్స్ ఒప్పందపు అన్యాయాన్ని రద్దు చేస్తానని , .హిట్లర్ చెప్పాడు

8. పని కావాలి అనుకున్న వాళ్ళకి పని.యువతకు బంగారు భవిష్యత్తు కల్పిస్తానని వాగ్దానం చేసాడు ,

9. అన్ని విదేశీ ప్రభావాలను తొలగిస్తానని.జర్మనీకి వ్యతిరేకంగా అన్ని విదేశీ కుట్రలను తిప్పికొడతానని హిట్లర్ చెప్పసాగాడు ,

10. కమ్యూనిజం ఆ రెండింటినీ తిప్పికొట్టే బలమైన దేశాన్ని ,పెట్టుబడిదారీ విధానం రెండింటినీ యూదుల కుట్రగా పేర్కొంటూ , .నిర్మిస్తానని హిట్లర్ చెప్పసాగాడు

11. తీవ్ర మాంద్యం .పెట్టుబడి దారీ విధానంతో భయపడిపోయిన మధ్యతరగతికి హిట్లర్ మాటలు ఎంతగానో నచ్చాయి ,

**సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) (పరిగణనలోకి తీసుకోండి**

(లేదా)

బి) భారతదేశంలో బ్రిటిష్ వారు అనుసరించిన విధానం పై "విభజించి పాలించు"వ్యాఖ్యానించండి.

**జవాబు** . :1 అందువల్ల .ప్రజలు ఐకమత్యంగా ఉండి ఉద్యమం చేస్తే దానిని అణిచివేయడం కష్టమని బ్రిటిష్ వారు భావించారు . హిందువులు, ముస్లిముల మధ్య విభేదాలు సృష్టించి ఉద్యమాన్ని బలహీన పరచాలని భావించారు.

2. అనేకమంది భారతీయుల ప్రయోజనాలను కాంగ్రెస్ పట్టించుకోవటం లేదని వాటిని కాపాడాల్సిన బాధ్యత తమపైన ఉన్నదని బ్రిటన్ భావించేదిఇది వివిధ వర్గాల ., కులాల, మతాల ప్రజల మధ్య విభేదాలకు దారి తీసింది .

3. ప్రజలపై కాంగ్రెస్ కు ఉన్న పట్టును బలహీన పరచడానికి బ్రిటిష్ ప్రభుత్వం వ"భజించి అనే సిద్ధాంతాన్ని అమలు "పాలించు , .చేసారు

4. ఇందులో భాగంగా బ్రిటిష్ ప్రభుత్వం ముస్లిం లీగ్ ప్రణాళికలకు మద్దతు ఇచ్చి ప్రోత్సహించి కాంగ్రెస్ కి ఇచ్చే ప్రాముఖ్యతను , .తగ్గించసాగింది



DCEB VIZIANAGARAM

5. .నుండి ముస్లిం లకు ప్రత్యేక నియోజక వర్గాలను కూడా ఏర్పాటు చేసారు 1909


6. ఉద్యమాన్ని బలహీన పరచడానికి బెంగాల్ ను లో తూర్పు బెంగాల్ 1905, పశ్చిమ బెంగాల్ గా విభజించింది.

7. బ్రిటిష్ వారు ప్రజలు, రాజుల మధ్య; హిందువులు, ముస్లింల మధ్య, వివిధ కులాల మధ్య, వివిధ సంస్థానాల మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నించింది .

8. ఈ విధంగా హిందువులుముస్లిం ,ల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించి ఉద్యమాన్ని నీరుగార్చడానికి ప్రయత్నించారు .

**సరియైన ఏవైనా ఇతర పా .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి)యింట్లను పరిగణనలోకి తీసుకోండి(**

31. ఎ) క్రింద ఇవ్వబడిన గ్రాఫ్ ను విశ్లేషించండి.




1. పై గ్రాపు పాకిస్తాన్ దేశాలు చేసిన సైనిక ఖర్చు గురించి తెలియచేస్తుంది ,వరకూ ఇండియా 2011 నుంచి 1988

2. పై గ్రాపు కి ఆధారం స్టాక్ హోం అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ ప్రచురణలు.

3 . వరకూ భారత 2011 నుంచి 1988దేశ సైనిక ఖర్చు .పాకిస్తాన్ సైనిక ఖర్చు కంటే ఎక్కువగా ఉంది , ఎందుకంటే జనాభా లోనూ .పాకిస్తాన్ కంటే పెద్దది ,వైశాల్యం లోనూ భారతదేశం ,

4 . లో 2011భారతదేశ సైనిక ఖర్చు రూపాయలలో పాకిస్తాన్ కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, జిడిపి లో శాతంగా భారత దేశ సైనిక ఖర్చు, పాకిస్తాన్ సైనిక ఖర్చు ఇంచుమించు సమానంగా ఉన్నాయి.

5 . జిడిపి లో శాతంగా భారత దేశ సైనిక ఖర్చు 3 లో సుమారు 1988.5%,3 లో సుమారు 2011 %. అనగా

సైనిక ఖర్చు సుమారుగా స్థిరంగా ఉందని చెప్పవచ్చు.


6 . .నుంచి జిడిపి లో శాతంగా పాకిస్తాన్ సైనిక ఖర్చు హెచ్చు తగ్గులకు లోనవుతూ ఉంది 19881988 లో సైనిక ఖర్చు జిడిపి లో సుమారు శాతంకి తగ్గింది 3 నాటికి సుమారు 2011 శాతం ఉండగా అది 6

7 . జిడిపి లో శాతంగా భారతదేశ సైనిక ఖర్చుపాకిస్తాన్ సైనిక ఖర్చు కం ,టే వరకూ 2008 నుంచి 1988 తక్కువగానే ఉంది .2009 నుంచి రెండు దేశాల సైనిక ఖర్చులు జిడిపి లో శాతంగా ఇంచుమించు సమానంగా ఉన్నాయి.

8. రెండుదేశాల మధ్య సరిహద్దు వివాదం ఉన్నందున ఒక దేశం మరొక దేశాన్ని అనుమానిస్తూ సైన్యం పై ఎక్కువగా ఖర్చు చేస్తున్నాయి.

(లేదా)

బి) క్రింది సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి .




i) మొదటి ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలయింది? ఎప్పుడు ముగిసింది?

**జవాబు:** మొదటి ప్రపంచ యుద్ధం న మొదలయింది 1914 జూలై 28. లో ముగిసింది 1918.

ii) రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ఏర్పడిన శాంతి సంస్థల పేర్లను తెలపండి.

**జవాబు:** మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత నానాజాతి సమితి, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి ఏర్పడ్డాయి.

iii) రెండవ ప్రపంచ యుద్ధమునకు తక్షణ కారణం తెలపండి.

**జవాబు:** డాంజింగ్ రేవును తనకు స్వాధీనం చేయమని జర్మనీ పోలాండ్ ను ఒత్తిడి చేసింది దీనికి పోలాండ్ నిరాకరించడంతో . .దీనితో రెండవ ప్రపంచ యుద్ధం మొదలయింది .న దాడి చేసింది 1 సెప్టెంబర్ 1939 జర్మనీ పోలాండ్ పై

Iv) బోల్షివిక్ విప్లవం ఏ సంవత్సరంలో సంభవించింది? ఆ విప్లవానికి నాయకత్వం వహించినది ఎవరు?

**జవాబు:** బోల్షివిక్ విప్లవం వ సంవత్సరంలో సంభవించింది 1917. ఆ విప్లవానికి వ్లాదిమిర్ లెనిన్ నాయకత్వం వహించాడు.

32. ఎ) ప్రస్తుత భూగర్భ జల చట్టాలను ఎందుకు మార్చాలో వివరించండి.

**జవాబు**1 :. అనేక రాష్ట్రాలలో భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు కాలం చెల్లినవి భూగర్భ .ప్రస్తుత పరిస్థితులకు అనువైనవి కావు , .జలాల వినియోగం నామ మాత్రంగా ఉన్న రోజులలో ఈ చట్టాలు రూపొందించబడ్డాయి

2. ప్రస్తుతం భూగర్భ జలాలే ప్రజలకు ప్రధానమైన నీటి వనరుగా ఉన్నాయివ్యవసాయానికి ,అంటే గృహ అవసరాలకు ., పారిశ్రామిక అవసరాలకూ భూగర్భ జలాలనే ఎక్కువగా వాడుతున్నారు .

3. భూగర్భ జలాలకు సంబంధించిన పాత చట్టాలలో ఉన్న లోపం ఏమంటే భూమి హక్కుకీ భూగర్భ జలాలపై హక్కుకీ సంబంధం , భూమి కిందనుంచి .భూమి పై నుండి భూగర్భ జలాలను తోడుకోవాలి కాబట్టి ఈ నియమాలను రూపొందించారు .కలపటం త◌ీసిన భూగర్భ జలాలపై ఆ భూమి యజమానికి హక్కు ఉందని భావించారు దీని అర్థం భూగర్భజలాలపై భూమి ఉన్న వాళ్ళకే హక్కు . .భూగర్భ జలాల నుండి ఎంత నీటిని తోడుకుంటారన్న దానిపై ఎటువంటి పరిమితి విధించలేదు .ఉంటుంది

4. నీరు ప్రవహించే వనరుఒక యజమాని యొక్క భూమి కింది భాగంలో భూగ .ర్భ జలం ఎక్కువగా ఉంటే అది ఇతరులకు చెందిన , అది ఇక్కడ నుంచి ఇతరులకు ,లేదా భూగర్భ జలం తక్కువగా ఉంటే .భూమి కింది భాగాల నుంచి ప్రవహించి ఇక్కడకు వచ్చి ఉండవచ్చు అందుచేత భూమిపైన యాజమాన్య సరిహద్దులు .చెందిన భూమి కింది భాగాలలోకి ప్రవహించి వెళ్ళిపోయి ఉండవచ్చు నిర్ణయి◌ించినట్లుగా .భూగర్భ జాలానికి యాజమాన్య సరిహద్దులు నిర్ణయించడం సాధ్యం కాదు ,

5. కాబట్టి భూమి మీద హక్కుకి భూగర్భ జలాల మీద హక్కుకి సంబంధం లేకుండా చేసే విధంగా ప్రస్తుత భూగర్భ జల చట్టాలను , .భూగర్భ జలాన్ని వాడుకోవడంలో కొన్ని పరిమితులు విధించాలి .మార్చాలి

వివరించ)◌ోతీరును ఆధారంగా మార్కులు కేటాయించండి(

(లేదా)

**బి) భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావాన్ని వివరించండి.**

**జవాబు**1 :. బహుళజాతి సంస్థలు భారతదేశంలో తమ పెట్టుబడులను పెంచాయిఈ సంస్థలు సెల్ ఫోన్లు ., వాహనాలు, ఎలక్ట్రానిక్స్, శీతల పానీయాలు, ఫాస్ట్ ఫుడ్స్ వంటి పరిశ్రమలలోనూ, పట్టణ ప్రాంతాలలో బ్యాంకింగ్ వంటి సేవలలోనూ ఎక్కువ పెట్టుబడులు పెట్టాయి.

2. ఈ ఉత్పత్తుల వల్ల సంపన్నులకు మేలు జరిగిందివీళ్ళు ఎంచుకోటానికి ఇప్పుడు ఎన్నో వస్తువులు లభించాయి ., అనేక ఉత్పత్తులలో నాణ్యత పెరిగి, ధరలు తగ్గాయి.

3. ఈ ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలలో, సేవలలో కొత్త ఉద్యోగాలు ఏర్పడ్డాయి .

4. ఈ ఉత్పత్తులకు సంబంధించిన పరిశ్రమలకు ముడి సరుకులు అందించే స్థానిక సంస్థలు .కూడా లాభపడ్డాయి (కంపెనీలు)

5. బహుళజాతి సంస్థల వల్ల భారత దేశంలోని కంపెనీలలో పోటీ పెరిగింది .ఈ పోటీ వల్ల అనేక అతి పెద్ద కంపెనీలు లాభపడ్డాయి . వాళ్ళు కొత్త సాంకేతిక విజ్ఞానంలోనూ, ఉత్పత్తి పద్ధతులలోనూ పెట్టుబడులు పెట్టి ఉత్పత్తి ప్రమాణాలను పెంచారు .

6. విదేశీ కంపెనీలతో .కలిసి పనిచేయటం ద్వారా కొన్ని భారతదేశ కంపెనీలు లాభపడ్డాయి (బహుళజాతి సంస్థలతో)

7. ప్రపంచీకరణ వల్ల కొన్ని పెద్ద భారతీయ కంపెనీలు స్వయంగా బహుళజాతి సంస్థలు గా ఎదిగాయి(వాహనాలు) టాటా మోటార్స్ ., ఇన్ఫోసిస్ )IT – Information Technology), రాన్ బాక్సీ (మందులు), ఏషియన్ పెయింట్స్ (రంగులు), సుందరం ఫాస్టేనర్స్ నట్టులు), బోల్టులువంటి భారతీయ కంపెనీలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా లావాదేవీలు కకలిగి ఉన్న (ాయి.

8. ప్రపంచీకరణ వల్ల సేవలు, ప్రత్యేకించి IT తో కూడిన సేవలు అందించే కంపెనీలకు కొత్త అవకాశాలు లభించాయిడేటా ఎంట్రీ ., జమాఖర్చు లెక్కలు, పరిపాలనా సంబంధమైన పనులు, ఇంజనీరింగ్ మొదలైనవి ఇప్పుడు భారతదేశం వంటి దేశాలలో చౌకగా చేసి, అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

9. అయితే అనేక చిన్న ఉత్పత్తి దారులు .బహుళజాతి సంస్థలతో పోటీపడలేక నష్టపోయారు (చిన్న కంపెనీలు)

10. బహుళజాతి కంపెనీలకోసం ప్రభుత్వం కార్మికచట్టాలను సడలించిందివారి ఉపాధికి .అందువల్ల కార్మికులు నష్టపోయారు ., హక్కులకు భంగం కలిగింది.

11. ప్రపంచీకరణ ప్రభావం ఉత్పత్తిదారులు, కార్మికులపై ఒకే రకంగా లేదు.

**సరియైన ఏవైనా ఇతర పాయింట్లను .మార్కులు 4 మార్కు చొప్పున ఏవైనా ఎనిమిది పాయింట్లకు 1 ఒక్కొక్క పాయింట్ కి) (పరిగణనలోకి తీసుకోండి**

33. ఎ) క్రిందివానిని భారతదేశం పటంలో గుర్తించండి

**1. చెన్నై 2. హిమాలయ పర్వతాలు 3. హిమాచల ప్రదేశ్ 4. కన్యాకుమారి**

**(లేదా)**

**5. అండమాన్ నికోబార్ దీవులు 6. గంగానది 7. థార్ ఎడారి 8. అనైముడి శిఖరం**


బి) క్రిందివానిని ప్రపంచ పటంలో గుర్తించండి


**1. పోర్చుగల్ 2. పసిఫిక్ మహాసముద్రం 3. పోలండ్ 4. ఇటలీ**

**(లేదా)**

**5. న్యూయార్క్ 6. ఈజిప్ట్ 7. గ్రీస్ 8. నేపాల్**


DCEB VIZIANAGARAM


N
Not to scale
2. హిమాలయ పర్వతాలు
3. హిమాచల్ ప్రదేశ్
7. థార్ ఎడారి
6. గంగా నది
8. అనైముడి శిఖరం
1. చెన్నై
5. అండమాన్ నికోబార్ దీవులు
4. కన్యాకుమారి




## పరీక్ష వ్రాసేటప్పుడు దృష్టిలో ఉంచుకోవల్సిన అంశాలు

- ప్రశ్నా పత్రం కంటే ముందు జవాబు పత్రం ఇవ్వబడుతుంది. కావున జవాబు పత్రం ఇచ్చిన వెంటనే అన్ని పేజిలకు మార్జిన్స్ గీసుకోవాలి. ( మార్జిన్స్ పెన్సిల్ తో గీసుకోవటం మంచిది)
- ప్రశ్నా పత్రం ఇచ్చిన తరువాత ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదవిన తరువాతే జవాబులు రాయటానికి సిద్ధపడాలి.
- ప్రశ్న పత్రం చదవటానికి కేటాయించిన 15 ని. ప్రశ్నా పత్రం బాగా చదవటానికి ఉపయోగించుకోవాలి.
- జవాబు పత్రంలో మొదటిగా సెక్షన్-1 లోని ఒక మార్కు ప్రశ్నల కొరకు 1 నుండి 12 నెంబర్లు వరుసగా వేసుకొని, సమాధానాలు తెలిసిన వాటికి ముందుగా జవాబులు రాయటం మంచిది.
- ఒక మార్కు ప్రశ్నలలో ఒకే ప్రశ్నకు రెండు సార్లు సమాధానం రాస్తే, ముందు రాసిన సమాధానాన్ని పరిగణలోకి తీసుకుంటారనే విషయాన్ని గమనించాలి.
- మార్జిన్ లోపల ప్రశ్నల నెంబర్లు మాత్రమే రాయాలి. సమాధానంలోని పాయింట్స్ నెంబర్లు మార్జిన్ బయటరాయాలి.
- ఒక మార్కు ప్రశ్నకు 1 లేదా 2 పదాలలో, 2 మార్కుల ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాలలో, 4 మార్కుల ప్రశ్నలకు 2 నుండి 4 వాక్యాలలో, 8 మార్కుల ప్రశ్నలకు 4 నుండి 8 వాక్యాలలో సమాధానాలు రాయాలి.
- పట నైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు రాసేటప్పుడు తగుజాగ్రత్తలు తీసుకొని రాయాలి .ఇవి మంచి మార్కులను సాధించి పెడతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.
- పట గుర్తింపు విషయంలో తప్పనిసరిగా పాయింట్ పెట్టి, పేరు రాసి గుర్తించాలి.
- జవాబు పత్రంలో స్కెచ్ పెన్నులు వాడకపోవడం మంచిది.
- జవాబులోని ముఖ్య పదాలను పెన్సిల్ తో అండర్ లైన్ చేసుకోవటం మంచిది. దీని వలన మంచి మార్కులను పొందవచ్చు.




# పాఠ్యాంశాల వారీగా

# ప్రశ్నలు

# 1 భారతదేశం: భౌగోళిక స్వరూపాలు

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. భారతదేశానికి పూర్తిగా దక్షిణాన గల అక్షాంశం ఏది? జ) 8 డిగ్రీల 4 ని. ఉత్తర అంక్షాంశం
2. లండన్ లో మధ్యహ్నం 12 గంటలు అయినపుడు, న్యూ ఢిల్లీ లో సమయం ఎంత అవుతుంది? జ) సా. 5.30
3. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి. (భారతదేశ ఉనికికి సంబంధించి)
   అక్షాంశాలు : ఉత్తర అర్ధగోళం :: రేఖాంశాలు : ? జ) తూర్పు అర్ధగోళం
4. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి
   IST : 82 ½ డిగ్రీల రేఖాంశం :: GMT : ? జ) 0 డిగ్రీల రేఖాంశం
5. దిగువ ప్రదేశాలలో ముందుగా సూర్యోదయం అగు ప్రాంతం ? జ) కోల్ కతా
   భోపాల్, జైపూర్, కోల్ కతా, భువనేశ్వర్
6. కర్కట రేఖ కు సంబంధించి భిన్నముగా వున్న రాష్ట్రాన్ని గుర్తించండి. జ) ఉత్తర ప్రదేశ్
   రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, త్రిపుర, పశ్చిమ బెంగాల్
7. భారతదేశం తో అత్యధిక భూసరిహద్దు గల దేశం? జ) బంగ్లాదేశ్
8. భారతదేశ తూర్పు, పశ్చిమ కొనల మధ్య దూరం ఎంత? జ) 2933 కి.మీ
9. IST, GMT ల మధ్య కాల వ్యత్యాసం ఎంత? b) +5.30 గం.
   a) -5.30 గం. b) +5.30 గం. c) -4.30 గం. d) +4.30 గం.
10. ఆంధ్ర ప్రదేశ్ కు పూర్తిగా పశ్చిమాన గల రేఖాంశం ఏది? జ) 68 డిగ్రీల 7 ని. తూర్పు రేఖాంశం
11. హిమాలయాల మొత్తం పొడవు ____ జ) 2400 కి.మీ
12. మాక్ డొక్ డింపెప్ లోయ ఏ రాష్ట్రంలో కలదు? జ) మేఘాలయ
13. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి.
    ఎత్తైన శిఖరాలు : హిమాద్రి :: వేశవి విడిది స్థావరాలు: ? జ) హిమాచల్
14. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి.
    గులక రాళ్ళు :బాబర్ :: చిత్తడి ప్రాంతం : ? జ) టెరాయి
15. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి
    మిష్మి కొండలు : అరుణాచల్ ప్రదేశ్ :: కాచర్: ? జ) అస్సాం
16. భిన్నమైన దానిని గుర్తిండి. జ) అంతర్వేది
    అంతర్వేది, డూన్, బాబర్, టెరాయి
17. హిమాలయాల ఆవిర్భావం ___ సంవత్సరాల క్రితం జరిగింది. జ) 40 –50 మిలియన్ల సంవత్సరాలు క్రితం

DCEB VIZIANAGARAM

18. మహాభారత శ్రేణి ఏ దేశంలో కలదు? జ) నేపాల్

19. ముస్సోరి, నైనిటాల్, రాణిఖేట్ వేశవి విడిది స్థావరాలు ఏ రాష్ట్రంలో కలవు? జ) c) ఉత్తరాంచల్

a) ఉత్తర ప్రదేశ్ b) హిమాచల్ ప్రదేశ్ c) ఉత్తరాంచల్ d) అరుణాచల్ ప్రదేశ్

20. గంగా మైదానం గగ్గర్ నది నుండి ____ నది వరకు విస్తరించి వుంది. జ) తీస్తా

21. భారతదేశంలో అతి పొడవైన కాలువ ____ జ) ఇంధిరా గాంధీ కాలువ

22. ద్వీపకల్ప పీఠభూమి దక్షిణపు అంచు ____ జ) కన్యాకుమారి

23. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి.

లక్ష దీవులు : ప్రవాళ బిత్తికలు :: అండమాన్ నికోబర్ దీవులు : ? జ) అగ్నిపర్వత ఉద్భవం

24. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి.

కెనరా తీరం : కర్ణాటక :: కొంకణ్ తీరం : ? జ) మహారాష్ట్ర, గోవా

25. మొదట జతలోని అంశాల మధ్య సంబంధాన్ని అనుసరించి, రెండవ జతను పూరించండి.

పులికట్ : ఆంధ్ర ప్రదేశ్ :: చిల్కా: ? జ) ఒడిస్సా

26. భిన్నంగా వున్నదానిని గుర్తించండి. జ) మలబార్

ఉత్కల్, సర్కార్, మలబార్, కోరమండల్

27. థార్ ఎడారిలో ప్రవహిస్తున్న నది ___ జ) లూని

28. దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం _____ జ) అనైముడి

29. ఖనిజ సంపదకు పేరుగాంచిన పీఠభూమి ___ జ) d) చోటనాగపూర్

a) దక్కన్ b) మాల్వా c) బుందేల్ ఖాండ్ d) చోటనాగపూర్

30. అరకన్ యోమా పర్వతాలు ____ దేశంలో కలవు. జ) మయన్మార్

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు): దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.***

31. "భారత ద్వీపకల్పం" అన్న పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తాం?

32. ఇందిరా పాయింట్ ప్రత్యేకత ఏమిటి?

33. లారేషియా అనగానేమి?

34. IST ని విస్తరింపుము.

35. GMT ని విస్తరింపుము.

36. డూన్ అనగానేమి? ఉదాహరణ లిమ్ము.

37. అంతర్వేది అనగానేమి?

38. సింధు నది ఉపనదులను రాయండి.

39. జీవ నది అనగానేమి?

40. పూర్వాంచల్ అనగా ఏమిటి? దీని ప్రాంతీయ పేర్లు రాయండి.

41. ద్వీపకల్ప పీఠభూమిలోని భాగాలను రాయండి.

42. భారదేశంలోని దీవుల సముదాయాలను రాయండి.

43. వర్షచ్ఛాయ ప్రాంతం అనగానేమి?

DCEB VIZIANAGARAM

44. ప్రవాళ భిత్తికలు అనగానేమి?

45. పశ్చిమ కనుమలలోని వివిధ కొండలను రాయండి.

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

46. భారతదేశ భూగర్భ నేపధ్యాన్ని వివరించండి?

47. ఆంధ్ర ప్రదేశ్ ఉనికిని గుర్చి రాయండి.

48. ఆర్కిటిక్ వృత్తంలో భారదేశం ఉంటే, మన జీవితంలో ఏ ఏ తేడాలు ఉంటాయి?

49. భారతదేశంలో ప్రధాన భౌగోళిక స్వరూపాలను రాయండి.

50. హిమాలయాలలోని ప్రధాన శ్రేణులు వాటి ప్రాముఖ్యతతో ఒక పట్టికను తయారుచేయండి.

51. గంగా- సింధు మైదానంలో ప్రధాన విభాగాలను గురించి రాయండి.

52. ద్వీపకల్ప పీఠభూమి సరిహద్దులను రాయండి.

53. రాష్ట్రాలు- వాటి తీరాలతో ఒక పట్టికను తయారుచేయండి.

54. థార్ ఎడారి ఏ విధంగా ఏర్పడింది?

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

55. పశ్చిమాన ఉన్న గుజరాత్ కంటే అరుణాచల్ ప్రదేశ్ లో సూర్యోదయం రెండు గంటలు ముందు అవుతుంది. కానీ గడియారాలన్ని ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకని?

56. గంగా- సింధు నది మైదానంలో జనసాంద్రత ఎక్కువ. కారణాలు తెలపండి.

57. తూర్పు, పశ్చిమ కనుమల మధ్య భేదాలను, పోలికలను రాయండి.

58. ద్వీపకల్ప పీఠభూమి భౌతిక నిర్మాణాన్ని వివరించండి?

59. భారతదేశ వ్యవసాయాన్ని హిమాలయాలు ఏ రకంగా ప్రభావితం చేస్తున్నాయి?

60. ద్వీపకల్ప పీఠభూమిని, గంగా- సింధు మైదానంతో పోల్చండి.

DCEB VIZIANAGARAM

# 2 అభివృద్ధి భావనలు

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. HDI ను విస్తరించుము. **(Human Development Index మానవ అభివృద్ధి సూచిక)**
2. IMR ను విస్తరించుము. **(Infant Mortality Rate శిశు మరణాల రేటు)**
3. PDS ను విస్తరించుము. **(Public Distribution System ప్రజా పంపిణీ వ్యవస్థ)**
4. భూమిలేని కార్మికుని అభివృద్ధి లక్ష్యం పని, మెరుగైన కూలీ అయితే గ్రామీణ రైతు అభివృద్ధి లక్ష్యం ఏది? **(పంటకు అధిక మద్దతు)**
5. ఈ క్రింది వాటిని కాలానుగత క్రమంలో పొందుపరుచుము.

   ఆధునిక పారిశ్రామికీకరణ, వేట , వ్యవసాయం **(వేట, వ్యవసాయం, ఆధునిక పారిశ్రామికీకరణ)**

6. దేశాల అభివృద్ధిని కొలుచుటకు ప్రపంచ బ్యాంకు ఉపయోగించిన ప్రామాణికం ఏది?

i. **(తలసరి ఆదాయం)**

7. ఏదైనా ఒక ప్రజా సౌకర్యాన్ని తెలుపుము. **(ఆసుపత్రులు/పాఠశాలలు/రోడ్లు/పార్కులు)**
8. కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది? **(తమిళనాడు)**
9. భిన్నమైన దానిని గుర్తించుము.

   తలసరి ఆదాయం, ఆయుఃప్రమాణం, సగటు బడిలో గడిపిన కాలం, శిశు మరణాలు **(తలసరి ఆదాయం)**
10. విభిన్న వ్యక్తులకు విభిన్నమైన ___________ ఉంటాయి. **(ఆకాంక్షలు/కోరికలు)**

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

11. తలసరి ఆదాయం అంటే ఏమిటి?
12. ప్రపంచబ్యాంకు అభివృద్ధి నివేదిక ప్రకారం ఏ దేశాలను ధనిక దేశాలు అంటారు?
13. శిశు మరణాల రేటు (IMR) అనగానేమి?
14. అక్షరాస్యతా శాతం అనగానేమి?

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

15. ఈ దిగువ పేర్కొన్న వ్యక్తులకు సంబంధించి నీ అంచనా మేరకు అభివృద్ధి లక్ష్యాలు/ఆకాంక్షలు ఏమై ఉంటాయి?
    - భూమి లేని గ్రామీణ కార్మికుడు
    - రైతు
    - పట్టణ ప్రాంతంలోని అబ్బాయి
    - గ్రామీణ ప్రాంతంలోని అమ్మాయి
16. హిమాచల్ ప్రదేశ్ లో సంభవించిన పాఠశాల విప్లవం గూర్చి వ్రాయండి.
17. వివిధ దేశాలను వర్గీకరించడంలో ప్రపంచబ్యాంకు ఉపయోగించే ముఖ్యమైన ప్రామాణికాలు ఏమిటి? ఆ ప్రామాణికాల్లో ఏమైనా పరిమితులు ఉంటే పేర్కొనండి.
18. సగటు ఎందుకు ఉపయోగిస్తాము? దీనిని ఉపయోగించడంలో ఏమైనా పరిమితులు ఉన్నాయా? అభివృద్ధికి సంబంధించి ఉదాహరణలతో వివరించండి.

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

19. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తారు?
20. ఆడవాళ్లు ఇంటి బయట పనిచేయటానికీ, లింగ వివక్షతకూ మధ్య గల సంబంధం ఏమిటి?

DCEB VIZIANAGARAM

# 3 ఉత్పత్తి, ఉపాధి

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. GDP ను విస్తరించుము. (Gross Domestic Product స్థూల దేశీయ ఉత్పత్తి)
2. క్రింది వాటిలో భిన్నమైన దానిని గుర్తించుము.
   పాలు అమ్మే వారు, బట్టలు కుట్టే వారు , రైతు, ఉపాధ్యాయుడు (ఉపాధ్యాయుడు)
3. ఏ రంగంలో ఈనాటికీ అధిక ఉపాధి కల్పించబడుతున్నది? (వ్యవసాయ రంగం)
4. 2009-10 సంవత్సర కాలానికి ఏ రంగం స్థూల దేశీయోత్పత్తిలో అధిక వాటా కలిగి ఉంది? (సేవల రంగం)
5. ఉపాధిలో అవ్యవస్థీకృత రంగం యొక్క వాటా ఎంత? (92 శాతం)
6. ఏ రంగం లోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చేయరు? (సేవా రంగం)
7. ప్రత్తి - సహజ ఉత్పత్తి
   గుడ్డ - ? (తయారీ ఉత్పత్తి)
8. స్థూల దేశీయ ఉత్పత్తి అనేది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన ____________ మొత్తం విలువ. (అన్ని వస్తువులు, సేవల)
9. స్థూల దేశీయోత్పత్తిలో వ్యవస్థీకృత రంగం యొక్క వాటా______ (50%)
10. ఉద్యోగ భద్రత కల్పించే రంగం ఏది? (వ్యవస్థీకృత రంగం)
11. తుది ఉత్పాదకం - ఇడ్లీ
    మధ్య దశ ఉత్పాదకం - ? (వడ్లు/బియ్యం/పిండి)
12. ప్రకృతి కార్యకలాపాలతో వస్తువులను ఉత్పత్తి చేయు రంగం ఏది? (వ్యవసాయ రంగం)

DCEB VIZIANAGARAM

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

13. ఆర్థిక వ్యవస్థలోని మూడు ప్రధాన రంగాలు ఏవి?
14. స్థూల దేశీయోత్పత్తిని నిర్వచించుము.
15. వ్యవస్థీకృత రంగం అనగానేమి?
16. ప్రచ్ఛన్న నిరుద్యోగం లేదా అల్పఉపాధి అనగానేమి?
17. అవ్యవస్థీకృత రంగం అనగానేమి?

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

18. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమేనా? ఎందుకో వివరించండి.
19. సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది? కొన్ని ఉదాహరణలతో వివరించండి.

*వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు): దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

20. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల మధ్య భేదాలను వివరించండి.
21. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఈ క్రింది అంశాలలో రక్షణ కావాలి: వేతనం, భద్రత, వైద్యం. ఉదాహరణలతో వివరించండి.

# 4 భారతదేశ శీతోష్ణస్థితి

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. ఈ క్రింది వానిలో సాధారణంగా రబీ కాలంలో పండే పంట______ **Ans:** (గోధుమ)

A) వరి B) గోధుమ C) ప్రత్తి D) చిరుధాన్యాలు

2. ఐలా తుఫాను ఏ సంవత్సరంలో సంభవించింది? **Ans:** (2009)

3. ఈ క్రింద ఇచ్చిన సమాచారం ప్రకారం మొదటి జత పూరించబడినది. రెండవ జతను పూర్తి చేయండి.

i. హిమాలయాలు – సిమ్లా

ii. పశ్చిమ కనుమలు – ? **Ans:** (ఊటీ/కొడైకెనాల్)

4. ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి.

i. వసంతం – మార్చి నుంచి ఏప్రిల్

ii. హేమంతం – మే నుంచి జూన్

iii. వర్ష – జూలై నుంచి ఆగస్టు **Ans:** (హేమంతం – మే నుంచి జూన్)

5. ఈశాన్య రుతుపవనాల వలన అత్యధిక వర్షపాతం పొందే తీర ప్రాంతం ఏది? **Ans:** (కోరమాండల్ తీరం)

6. ఉత్తరాది మైదానాల్లో పొడిగా, వేడిగా ఉండే స్థానిక పవనాలను ఏమంటారు? **Ans:** (లూ పవనాలు)

7. AGW ను విస్తరించుము.

**Ans:** (Anthropogenic Global Warming/మానవుల కారణంగా భూగోళం వేడెక్కడం)

8. ఈ క్రింది సాంప్రదాయ భారతీయ కాలాలను వరుస క్రమంలో అమర్చండి.

వర్ష, శరత్, వసంతం, గ్రీష్మం. **Ans:** (వసంతం, గ్రీష్మం, వర్ష, శరత్)

DCEB VIZIANAGARAM

9. ఇటీవల కాలంలో IPCC యొక్క సమావేశం ఏ దేశంలో జరిగింది?

A) రష్యా B) చైనా C) పోలండ్ D) అమెరికా **Ans:** (D) పోలండ్)

10. భారతదేశంలో అత్యంత చల్లగా ఉండే నెల ________ **Ans:** (జనవరి)

11. 'ట్రేడ్' అనేది ఏ భాషా పదం? **Ans:** (జర్మన్)

12. ఈ క్రింది వానిలో తప్పుగా ఉన్న దానిని గుర్తించండి.

A. అక్షాంశం B. భౌగోళిక స్వరూపం C. భూ క్రమక్షయం D. ఉపరితల గాలి ప్రసరణ **Ans:** (భూ క్రమక్షయం)

13. భారతదేశం సుమారుగా ఏఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది? **Ans:** ($8^{o}$ఉ. నుండి $37^{o}$ఉ.)

14. ఏ రుతుపవనాల వలన భారతదేశం అత్యధిక వర్షపాతం పొందుతుంది? **Ans:** (నైరుతి)

15. ఏ అక్షాంశ రేఖ భారతదేశాన్ని ఇంచుమించు రెండు సమభాగాలుగా విభజిస్తుంది? **Ans:** (కర్కట రేఖ)

16. భారతదేశ శీతోష్ణస్థితి ఉపరితల వాయు ప్రవాహాల వల్ల ప్రభావితం అగును. ఈ ప్రవాహాలను ఏమని పిలుస్తారు?
**Ans:** (జెట్ ప్రవాహం)

17. ______ వాయువు హరితగృహ వాయువు గా కార్బన్ డయాక్సైడ్ కంటే మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. **Ans:** (మీథేన్ )

18. కాలానుగుణంగా గాలులు దిశ మారటాన్ని అరబ్బు వర్తకులు పెట్టిన పేరు ______ **Ans:** (మాన్ సూన్)

19. ఏ అక్షాంశం వద్ద తూర్పు జెట్ ప్రవాహం ఏర్పడుతుంది? **Ans:** (25 డిగ్రీల ఉత్తర అక్షాంశం)

20. ట్రేడ్ అన్న పదానికి అర్థం **Ans:** (ట్రాక్ లేదా ఒకే దిశలో పయనించే గాలులు)

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

1. శీతోష్ణస్థితి అనగా నేమి?

2. వాతావరణం లోని అంశాలు ఏవి?

3. శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు ఏవి?

4. IPCC ని విస్తరించుము.

5. పశ్చిమ విక్షోభాలు అనగా నేమి?

6. అక్టోబర్ వేడిమి అనగా నేమి?

7. వాతావరణం అనగా నేమి?

8. సాంప్రదాయ భారతీయ కాలాలు (ఋతువులు) ఎన్ని? అవి ఏవి?

9. నైరుతి రుతుపవనాలను ఎన్ని శాఖలుగా విభజించారు? అవి ఏవి?

10. హిమాలయాల్లో ఉన్న వేసవి విడుదులు ఏవి?

DCEB VIZIANAGARAM

www.bestsocialteacher.com

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

1. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య విభేదాల గురించి రాయండి.

2. భూగోళం వేడెక్కడంలో మానవ చర్యలు రాయండి.

3. వాతావరణం, శీతోష్ణస్థితి మధ్య తేడాలు వ్రాయండి.

4. "భారతదేశంలో దక్షిణాది ప్రాంతం భూమధ్య రేఖ కి దగ్గరగా ఉష్ణ మండలంలో ఉంది" విశ్లేషించుము.

5. నైరుతి రుతుపవనాలు భారతదేశంపై ఏ విధంగా ప్రభావం కలుగజేస్తున్నాయి?

6. భూమికి నీటికీ గల సంబంధం వలన శీతోష్ణ స్థితి ఏవిధంగా ప్రభావితం అవుతుందో వివరించండి.

7. వివిధ కాలాల్లో ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశాల మధ్య వ్యత్యాసాలు వ్రాయండి.

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

1. శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను వివరించండి.

2. విద్యార్థిగా భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి నీవు చేసే సూచనలు ఏవి?

3. భారతదేశ కాలాలను గూర్చి కూలంకుషంగా వివరించండి.

4. భారతదేశంపై శీతోష్ణస్థితి మార్పుల ప్రభావం గురించి వివరించండి.

VIZIANAGARAM

# 5 భారతదేశ నదులు, నీటి వనరులు

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. హిమాలయ నదులలో అతిపెద్ద నది

A. సింధు B. గంగా C. బ్రహ్మపుత్ర — **Ans:** (B. గంగా నది)

2. "నాస్ బందీ" అనగా — **Ans:** (అధిక సంతానం నిషేధం)

3. ఈ క్రింద ఇచ్చిన సమాచారంలో మొదటి జత పూరించబడింది. రెండవ జత పూరించండి.

A. హిమాలయ నది – గంగ

B. ద్వీపకల్ప నది – ? — **Ans:** (గోదావరి/కృష్ణా/కావేరీ)



www.bestsocialteacher.com

4. ఈ క్రింది వాక్యాలలో ఏది సరైనదో గుర్తించండి.

i. హిమాలయ నదులు జీవనదులు

ii. కృష్ణా, గోదావరి నదులు ద్వీపకల్ప నదులు

A) i సరైనది. B) ii సరైనది C) i,ii సరైనవి D) i,ii సరైనవి కాదు Ans: (C. i,ii సరైనవి )

5. ఈ క్రింది వానిలో వేరైన దానిని గుర్తించండి.

A. కృష్ణ B. గోదావరి C. మహానది D. బ్రహ్మపుత్ర Ans: (D.బ్రహ్మపుత్ర)

6. ఈ క్రింది వానిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

i. గంగా-జీలం

ii. సింధు-సట్లజ్

iii. బ్రహ్మపుత్ర-లోహిత Ans: (i. గంగా-జీలం)

7. అంతర్గత నదీ ప్రవాహానికి ఉదాహరణగా చెప్పే నది?

A. లూని B. నర్మద C. తపతి D. కావేరీ Ans: (A. లూని)

8. ద్వీపకల్ప పీఠభూమిలో ప్రవహిస్తూ, గంగా నదిలో కలిసే ఉపనది ఏది? Ans: (సోన్ నది)

9. అలకనంద మరియు భగీరథి నదులు కలిసే చోటు Ans: (దేవప్రయాగ)

10. హివారే బజార్ ఏ రాష్ట్రంలో ఉంది? Ans: (మహారాష్ట్ర)

11. నాసిక్ అనేది ఏ నది యొక్క జన్మ స్థానం? Ans: (గోదావరి)

12. ఈ క్రింది నదులను ఉత్తరం నుండి దక్షిణం కు అమర్చండి.

గోదావరి, సింధు, కావేరి, నర్మద. Ans: (సింధు, నర్మద, గోదావరి, కావేరి)

13. తుంగభద్ర నది ఏ నదికి ఉపనది? Ans: (కృష్ణా నది)

14. నీరు నీటి ఆవిరిగా మారడాన్ని __________ అంటారు. Ans: (భాష్పీభవనం )

15. భారతదేశంలో ఎక్కువ నదులు ఈ సముద్రంలో కలుస్తున్నాయి. Ans: (బంగాళాఖాతం)

16. బ్రహ్మపుత్ర నదికి టిబెట్ లో గల పేరు__________ Ans: (సాంగ్ పో)

17. ఏ సంవత్సరంలో బెల్లపు మడ్డిని తుంగభద్ర నదిలోకి విడిచిపెట్టడం వలన అత్యధికంగా చేపలు చనిపోవడంతో ప్రజలు ఆందోళనలు చేశారు. Ans: (1984)

18. కోకో-కోలా కంపెనీ ఏ రాష్ట్రంలో స్థాపించబడింది? Ans: (కేరళ)

19. భూగర్భజలాలను వినియోగించడంలో నిలువరించే హక్కు ఏ శాఖకు ఉంది? Ans: (పంచాయతీరాజ్ శాఖ కి)

20. కర్ణాటక రాష్ట్రంలో ఇనుపఖనిజం తవ్వకం ఎక్కడ జరుగుతుంది? Ans: (కుద్రేముఖ్ లో)

DCEB VIZIANAGARAM

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

1. సింధు నది యొక్క ఉపనదులు వ్రాయండి.

2. బ్రహ్మపుత్రా నది జన్మస్థానం రాయండి.

3. గంగా నది రెండు నదుల కలయిక. ఆ రెండు నదుల పేర్లు వ్రాయండి.

4. గోదావరి నది ఎక్కడ పుడుతుంది?

5. హివారేబజార్ లో ప్రజలు అనుసరించవలసిన నిబంధనలు/ నిషేధాలు ఏవి?

6. జల చక్రం అంటే ఏమిటి?

7. కరువు ప్రాంతం అంటే ఏమిటి?

8. ఉపనదులు అంటే ఏమిటి?

9. కర్ణాటక లో ఉండే ఖనిజాలు ఏవి? అవి ఏయే ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతున్నారు?

10. తుంగభద్ర నది పరివాహక ప్రాంతాన్ని ఎన్ని భాగాలుగా విభజించారు? అవి ఏవి?

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

DCEB VIZIANAGARAM

1. నీటి వనరుల్లో భాగంగా బాహ్య ప్రవాహాలు, అంతర్గత ప్రవాహాలు గురించి రాయండి.

2. కోకో కోలా కంపెనీ వివాదం గురించి రాయండి.

3. హిమాలయ నదులు జీవనదులు అనటానికి తగు కారణాలు వ్రాయండి.

4. నీటి వనరులను సంరక్షించడానికి ఏవైనా రెండు నినాదాలు రాయండి.

5. నీటి వనరులను నిల్వ చేయడానికి ఏవైనా కొన్ని సలహాలు వ్రాయండి.

6. ద్వీపకల్ప నదులు గురించి వివరించుము.

7. తుంగభద్ర నది ప్రాంతంలో నీటి వినియోగం గురించి రాయండి.

8. నీటి ప్రాధాన్యం గురించి పోస్టర్ తయారు చేయండి.

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

1. హిమాలయ నదులకు ద్వీపకల్ప నదులకు మధ్య భేదాలు తెలుపుము.

2. భూగర్భ జలాన్ని పెంపొందించటానికి విద్యార్థిగా నీవు చేసే సూచనలు ఏవి?

3. భారతీయ ప్రజల జీవన విధానంపై నదులు అతి ప్రధానమైన పాత్రను పోషిస్తున్నాయి. దీనిపై మీ వ్యాఖ్యానం ఏమిటి?

4. హివారేబజార్ అభివృద్ధి చెందిన విధానాన్ని వివరించండి.

# 6 ప్రజలు

*లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు): దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యతా శాతం

a. 82.4 b. 74.04 c. 65.46 d. 62.63 **Ans:** (b. 74.04)

2. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం__________ **Ans:** (చైనా)

3. ఈ క్రింద ఇచ్చిన మొదటి జత ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

i. భారతదేశంలో సగటు పునరుత్పత్తి శాతం – 2.7%

ii. ఆంధ్రప్రదేశ్ సగటు పునరుత్పత్తి శాతం – ? **Ans:** (1.9%)

4. క్రింద ఇచ్చిన అంశాలలో తప్పుగా ఉన్న దానిని గుర్తించండి.

(i) పిల్లలు – 15 సంవత్సరాల లోపు వాళ్ళు

(ii) వృద్ధులు – 69 సంవత్సరాలు పైబడిన వారు

(iii) పనిచేసే వయస్సు – 15 నుండి 59 సంవత్సరాల వారు **Ans:** (59 సంవత్సరాలు పైబడిన వారు వృద్ధులు)

5. ఇప్పటి వరకు భారతదేశంలో ఎన్నిసార్లు జనాభా లెక్కలను నిర్వహించారు? **Ans:** (14 సార్లు)

6. ప్రపంచ జనాభాలో ద్వితీయ స్థానంలో ఉన్న దేశం___________ **Ans:** (భారతదేశం)

7. "ఆదిత్య ఉద్యోగం నిమిత్తం అమెరికాకు వెళ్ళెను" ఇది ఏరకమైన వలస ? **Ans:** (అంతర్జాతీయ వలస)

8. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ యొక్క జనసాంద్రత

A. 208 (b) 308 (c) 408 (d) 508 **Ans:** (b. 308)

9. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ యొక్క స్త్రీ పురుష నిష్పత్తి ఎంత? **Ans:** (1000:993)

10. భారతదేశంలో ____ శాతం మంది అవ్యవస్థీకృత రంగంలో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. **Ans:** (92%)

11. జనాభా విషయంలో గొప్ప విభాజక సంవత్సరం అని దేనికి పేరు? **Ans:** (1921)

12. క్రింద ఇచ్చిన మొదటి జత ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

(i) అత్యధిక జనసాంద్రత కలిగిన రాష్ట్రం – బీహార్

ii) అత్యల్ప జనసాంద్రత కలిగిన రాష్ట్రం – ? **Ans:** (అరుణాచల్ ప్రదేశ్)

DCEB VIZIANAGARAM

13. మనదేశంలో జనాభా లెక్కలు _____ సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. Ans: (10 సంవత్సరాలు)

14. జనాభా మార్పునకు గల కారణాలు ఏవి?

(a) జననాలు (b) మరణాలు (c) వలసలు (d) పైవన్నీ Ans: (d. పైవన్నీ)

15. క్రింద ఇచ్చిన మొదటి జత ఆధారంగా రెండవ జతని పూర్తి చేయండి.

i. అత్యధిక స్త్రీ పురుష నిష్పత్తి గల రాష్ట్రం – కేరళ

ii. అత్యల్ప స్త్రీ పురుష నిష్పత్తి గల రాష్ట్రం – ? Ans: (హర్యానా)

16. భారతదేశంలో అత్యధిక జనాభా గల రాష్ట్రాన్ని గుర్తించండి.

పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఉత్తరప్రదేశ్, బీహార్ Ans: (ఉత్తర ప్రదేశ్)

17. ఈ క్రింద ఇచ్చిన అంశాల్లో తప్పుగా ఉన్న దానిని గుర్తించండి.

i. 1901 – 238.40 మిలియన్లు

ii. 1991 – 361.09 మిలియన్లు

iii. 2001 – 962.4 మిలియన్లు Ans: (iii. 2001 – 962.4 మిలియన్లు

18. సంపూర్ణ జనగణన మొదట నిర్వహించిన సంవత్సరం______ Ans: (1881)

19. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా______ Ans: (121 కోట్లు)

20. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత శాతం_____ Ans: (74.04%)

21. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనసాంద్రత_____ Ans: (382)

22. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా ___ Ans: (కృష్ణాజిల్లా)

23. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో అత్యల్ప జనసాంద్రత గల జిల్లా ___ Ans: (YSR కడప)

24. భారతదేశంలో మొదటి జనాభా లెక్కల సేకరణ జరిగిన సంవత్సరం___ Ans: (1872)

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

1. జనగణన అనగానేమి?

2. భారతదేశంలో జనగణన ప్రక్రియను నిర్వహించేది ఎవరు?

3. జనాభా వర్గీకరణ అనగానేమి?

4. స్త్రీ పురుష నిష్పత్తి అనగానేమి?

5. భ్రూణహత్యలు అనగానేమి?

6. అక్షరాస్యత అనగానేమి?

7. జనాభాలో పనిచేసే వయస్సు వారి ప్రాధాన్యత ఏమిటి?

DCEB VIZIANAGARAM

8. జనసాంద్రత అనగానేమి?

9. జనాభాను నియంత్రించుటకు రెండు నినాదాలు రాయండి.

10. వలస అనగానేమి?

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

1. పునరుత్పత్తి శాతం అనగా నేమి ?

2. జనాభా మార్పు అంటే ఏమిటి ?

3. వ్యవసాయ భూమి సాగుచేసే వ్యక్తికి, వ్యవసాయ కూలీకి మధ్యగల తేడా ఏమిటి ?

4. భారతదేశంలో జనాభా వృద్ధికి గల కారణాలు తెల్పండి ?

5. లింగనిష్పత్తి చాలా ఎక్కువగాని, లేదా తక్కువగాని ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి.

6. అధిక జనసాంద్రతకు గల కారణాలను తెల్పండి ?

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

1. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ జనాభా పెరుగుదలకు గల కారణాలను వ్రాయండి?

2. అధిక జనాభా వలన కలిగే సమస్యలు ఏవి?

3. " అక్షరాస్యతా శాతం దేశాభివృద్ధికి ఏ విధంగా దోహదం చేస్తుంది " మీ అభిప్రాయాన్ని తెల్పండి ?

4. జనాభాను నియంత్రించుటకు కొన్ని సలహాలు ఇవ్వండి?

DCEB VIZIANAGARAM

# 10 ప్రపంచీకరణ

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. భారతదేశం ప్రధానంగా దిగుమతి చేసుకొనే అంశాలు ఏవి ?

ముడి పదార్థాలు, వినియోగ వస్తువులు, ఆహార ఉత్పత్తులు    Ans: (వినియోగ వస్తువులు)

2. క్రింద ఇవ్వబడిన మొగటి జత ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

1. కార్గిల్ ఫుడ్స్ : అమెరికా

2. ఫారఖ్ ఫుడ్స్ :   ?    Ans: (భారతదేశం)



www.bestsocialteacher.com

3. WTO ప్రధాన లక్ష్యం

(a) వ్యాపారం పై నిబంధనలు విధించడం (b) ఆరోగ్యాన్ని అందించడం

(C) ప్రపంచ వ్యాపారాన్ని సరళీకరించడం (d) పైవేవి కావు. **Ans.** (C. ప్రపంచ వ్యాపారాన్ని సరళీకరించడం)

4. MNC విస్తరించండి. **Ans:** (Multi National Companies/బహుళజాతి సంస్థలు)

5. క్రింది సమాచారాన్ని పూర్తి చేయండి.

టాటా మోటార్స్ – ఆటోమోబైల్స్

ఇన్ఫోసిస్ – I.T.

రాన్ బాక్సీ – ? **Ans:** (మందులు)

6. భారతదేశంలో సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రవేశ పెట్టిన సంవత్సరం? **Ans:** (1991)

7. ఇన్ఫోసిస్ అనే భారతీయ బహుళజాతి సంస్థ ఏ రకమైన ఉత్పత్తులను తయారు చేస్తుంది?

మందులు, ఆటోమొబైల్స్, IT, ఆహార ఉత్పత్తులు **Ans:** (I.T.)

8. క్రింద ఇవ్వబడిన మొదటి జత ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

హీరో మోటార్స్ – భారతదేశం

ఫోర్డ్ మోటార్స్ – ? **Ans:** (అమెరికా)

9. క్రింది వానిలో వ్యాపారానికి అవరోధాన్ని గుర్తించండి.

వడ్డీ, పెట్టుబడులు, పన్నులు, ఋణాలు **Ans:** (పన్నులు)

10. WTO ను విస్తరించండి **Ans:** (World Trade Organisation/ప్రపంచ వాణిజ్య సంస్థ)

11. తప్పుగా ఉన్న దానిని గుర్తించండి.

(i) రాన్ బాక్సీ – మందులు

ii) ఇన్ఫోసిస్ – IT

iii) సుందరమ్స్ – ఆహార ఉత్పత్తులు **Ans:** (iii.సుందరామ్స్– ఆహార ఉత్పత్తులు)

12. SEZ ను విస్తరించండి ? **Ans:** (Special Economic Zone/ప్రత్యేక ఆర్థిక మండలి)

13. క్రింది వానిలో భారతీయ బహుళజాతి సంస్థను గుర్తించండి..

a. నోకియా b. రాన్ బాక్సి c. నైకీ d. హోండా **Ans:** (రాన్ బాక్సీ)

14. ప్రస్తుత కేంద్ర ఆర్థిక మంత్రి ఎవరు ? **Ans:** (శ్రీమతి నిర్మలా సీతారామన్)

15. IMF ను విస్తరించండి. **Ans:** (International Monetary Fund/అంతర్జాతీయ ద్రవ్యనిధి)

DCEB VIZIANAGARAM

16. IBRD ను విస్తరించండి.

Ans: (International Bank for Reconstruction and Development / అంతర్జాతీయ పునర్ నిర్మాణ, అభివృద్ధి బ్యాంకు)

17. WB ను విస్తరించండి. **Ans:** (World Bank/ప్రపంచ బ్యాంకు)

18. IDAను విస్తరించండి. **Ans:** (International Development Agency/అంతర్జాతీయ అభివృద్ధి సంఘం)

19. ఏ రెండు సంస్థలు కలిసి ప్రపంచ బ్యాంకుగా ఆవిర్భవించాయి? **Ans:** (IBRD & IDA)

20 ప్రపంచ బ్యాంకు ప్రధాన కార్యాలయం _____ **Ans:** (వాషింగ్టన్ DC)

21. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రధాన కార్యాలయం_____ **Ans:** (వాషింగ్టన్ DC)

22. ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రధాన కార్యాలయం_______ **Ans:** (జెనీవా)

23. ప్రస్తుత ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు_____ **Ans:** (డేవిడ్ మాల్ పాస్)

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

1. విదేశీ వ్యాపారం అనగా నేమి?

2. విదేశీ వ్యాపారం వలన కలిగే ప్రయోజనాలు ఏవి?

3. అరబ్ వసంతం అనగానేమి ?

4. బహుళజాతి సంస్థలు అనగా నేమి ?

5. ప్రపంచీకరణ అనగా నేమి ?

6. 'టెలికమ్యూనికేషన్ సదుపాయాలకు కొన్ని ఉదాహరణలు వ్రాయండి?

7. క్వోటా (Quotas) ను నిర్వచించండి.

8. “జాయింట్ వెంచర్లు” అనగా నేమి?

9. భారతీయ బహుళజాతి సంస్థలకు ఉదాహరణలు వ్రాయండి.

10. విదేశీ పెట్టుబడులు అనగానేమి ?

DCEB VIZIANAGARAM

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

1. ప్రపంచ వాణిజ్య సంస్థను గూర్చి వ్రాయండి?

2. సరళీకరణ అనగానేమి ? వివరించండి?

3. ప్రపంచీకరణ వలన కలిగే ప్రభావాలు ఏవి ?

4. ప్రత్యేక ఆర్థిక మండళ్లను గూర్చి వివరించండి ?

5. బహుళజాతి సంస్థల ఏర్పాటుకు ఏరకమైన పరిస్థితులు దోహదం చేస్తాయి ?

6. ప్రపంచీకరణ వేగవంతం కావడానికి ప్రభుత్వాలు ఏ రకమైన పాత్రను పోషించాలి ?

7. అంతర్జాతీయ ఆర్థిక మార్పిడిలో గల ప్రవాహాలు ఎన్ని ? అవి ఏవి ?

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

1. ప్రపంచీకరణ ప్రక్రియలో బహుళజాతి సంస్థల పాత్ర ఏమిటి ?

2. సమాచార సాంకేతిక విజ్ఞానం ప్రపంచీకరణ ప్రక్రియకు ఏవిధంగా దోహదం చేస్తుంది?

3. "ప్రపంచీకరణ ప్రభావం ఒకేరకంగా లేదు" ఈ వాక్యాన్ని వివరించండి?

4. దేశాల మధ్య మార్కెట్ల అనుసంధానానికి విదేశీ వాణిజ్యం ఎలా దోహదం చేస్తుంది.

5. ప్రపంచీకరణ భవిష్యత్ లో కూడా కొనసాగుతుంది. 20 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించండి?

# 11 ఆహార భద్రత

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. 1943-45 సంవత్సరంలో వచ్చిన ______ కరువు వల్ల 30-50 లక్షల మంది ప్రజలు చనిపోయారు. జ) బెంగాల్
2. తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు లభించే చోటు ______________ జ) రేషన్ దుకాణాలు
3. PDS ను విస్తరించండి జ) ప్రజా పంపిణీ వ్యవస్థ (Public Distribution System)
4. FCI ను విస్తరించండి జ) భారత ఆహార సంస్థ (Food Corporation of India)
5. MSP ను విస్తరించండి జ) కనీస మద్దతు ధర (Minimum Support Price)
6. ICDS ను విస్తరించండి జ) సమగ్ర శిశు అభివృద్ధి పథకం (Integrated Child Development Scheme)
7. BMI ను విస్తరించండి జ) శరీర బరువు సూచిక (Body Mass Index)
8. జాతీయ పోషక ఆహార సంస్థ ఉన్న పట్టణం _________ జ) హైదరాబాదు
9. ప్రపంచంలో కెల్లా అత్యంత పెద్ద భోజన పథకం _________ జ) మధ్యాహ్న భోజన పథకం



www.bestsocialteacher.com

10. జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ప్రభుత్వం ________ సంవత్సరంలో తయారు చేసింది. జ) 2013

2009; 2005; 2014; 2013

11. అంత్యోదయ కార్డు పథకం ఏ వర్గ ప్రజలకు ఉద్దేశించినది జ) పేదలలో అత్యంత పేదలకు

బి.సి.లకు; యస్.సి. & యస్.టి. లకు; పేదలలో అత్యంత పేదలకు; పేద ప్రజలకు

12. ఆహార భద్రత అంటే _______ జ) అన్ని వర్గాల ప్రజల కోసం ఆహారం

ధనిక ప్రజల కోసం ఆహారం; గ్రామీణ ప్రజలకోసం ఆహారం;

పేద ప్రజలకు ఆహారం; అన్ని వర్గాల ప్రజల కోసం ఆహారం

13. ఆహార ధాన్యాల లభ్యత అంటే _______ జ) ప్రతి మనిషికి సరిపోయినంత ఆహారాన్ని అందుబాటులో ఉంచడం

ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడం;

ప్రతి మనిషికి సరిపోయినంత ఆహారాన్ని అందుబాటులో ఉంచడం

ప్రతి మనిషికి ఆహారాన్ని కొనుగోలు చేసే శక్తికి వచ్చేటట్లు చేయడం

సరియైన ధరలకు అందించే దుకాణాలను ఏర్పాటుచేయడం

14. రోజుకు పట్టణ ప్రాంతంలో ప్రతి వ్యక్తి ___________ కాలరీలు ఆహారాన్ని తీసుకోవాలి. జ) 2100

2100; 2000; 2400; 2200

15. రోజుకు గ్రామీణ ప్రాంతంలో ప్రతి వ్యక్తి _________ కాలరీలు ఆహారాన్ని తీసుకోవాలి జ) 2400

2100; 2000; 2400; 2200

16. అంత్యోదయ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి నెలకు ____ కేజీ ల ఆహార ధాన్యాలను ప్రభుత్వం అందిస్తుంది. జ) 35 కేజీలు

5 కేజీలు; 20 కేజీలు; 30 కేజీలు; 35 కేజీలు

17. ఈ క్రింది మార్గాలు ద్వారా ఆహార భద్రతను కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. జ) పై అన్నీ

రేషన్ షాపులు; మధ్యాహ్న భోజన పథకం; అంగన్ వాడి; పై అన్నీ

18. ఈ క్రింది వాటిలో భిన్నమైనది జ) BMI

ఆహార ఉత్పత్తి; BMI; అందుబాటులో ఆహారం; ఆహార లభ్యత

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

1. బఫర్ స్టాక్ అంటే ఏమిటి?
2. ఒక సంవత్సరంలో ఆహారధాన్యాల లభ్యతను ఎలా అంచనా వేస్తారు?

DCEB VIZIANAGARAM

3. "చనిపోయిన పిల్లలను చేతుల్లో పెట్టుకుని తిరుగుతున్న తల్లులను చూశాను. వాళ్ళు మళ్ళీ లేస్తారన్న ఆశతో వాళ్ళమీద ఆ తల్లులు నీళ్ళు చల్లుతూ ఉన్నారు. నేను ఎన్నో చూశాను – ప్రజలు గడ్డిని, పాములను తిన్నారు. నా ఇద్దరు చెల్లెళ్ళు, ఒక తమ్ముడు చనిపోయారు." వ్యాఖ్యానించండి
4. "వీళ్ళు రైతులు, వ్యవసాయదారులు, అంతేగాని అడుక్కునే వాళ్ళు కాదు. అందుకే వాళ్ళకు అడుక్కోవడం కూడా తెలియదు." వ్యాఖ్యానించండి.
5. 2013 ఆహార భద్రత చట్టం గురించి వ్రాయండి.

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

6. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఒక సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిందని అనుకుందాం. ఆ సంవత్సరం ఆహార ధాన్యాల లభ్యత పెరగడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలి?
7. బరువు తక్కువగా ఉండటానికి ఆహారం అందుబాటుకు మధ్యగల సంబంధాన్ని తెలియజేయండి.

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

8. ఆహార ఉత్పత్తి పెరగటానికి ఆహార భద్రతకు మధ్య గల సంబంధాన్ని వివరించండి.
9. "ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు". ఈ వ్యాఖ్యానానికి మద్దతుగా వాదనలను పేర్కొనండి.

# 13 ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం-I

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. 20వ శతాబ్దాన్ని తీవ్ర సంచలనాల యుగంగా ఎవరు పేర్కొన్నారు? జ) ఎరిక్ హబ్స్ బామ్
2. మొదట ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలైంది? జ) 1914 జూలై 28
3. రెండవ ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలైంది? జ) 1939 సెప్టెంబర్ 1
4. 1914 జూన్ 28 న హత్యగావించబడిన ఆస్ట్రియా యువరాజు ఎవరు? జ) ఆర్చ్ డ్యూక్ ఫ్రాంజ్ పెర్డినాండ్
5. ఆస్ట్రియా ఏ దేశంపై యుద్ధాన్ని ప్రకటించడంతో మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది? జ) సెర్బియా
6. జర్మనీ 1939 సెప్టెంబర్ 1 న పోలెండ్ పై యుద్ధాన్ని ప్రకటించడానికి కారణం అయిన రేవు పట్టణం ఏది? జ) డాంజింగ్



www.bestsocialteacher.com

7. క్రింది జతను పూరించండి.

త్రైపాక్షిక కూటమి : 1882 :: మిత్ర దేశాల కూటమి : ? జ) 1907

8. మొదటి ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సంధి ఏది? జ) వర్సయిల్స్ సంధి

9. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత అంతర్జాతీయ శాంతి స్థాపన కోసం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఏది?

జ) నానాజాతి సమితి

10. నానాజాతి సమితి స్థాపనలో ముఖ్య పాత్ర పోషించిన అమెరికా అధ్యక్షుడు? జ) ఉడ్రో విల్సన్

11. 1934 లో నానాజాతి సమితిలో సభ్య దేశాలు సంఖ్య ఎంత? జ) 58

12. ILO ను విస్తరించండి. జ) అంతర్జాతీయ కార్మిక సంస్థ (International Labour Organisation)

13. WHO ను విస్తరించండి. జ) ప్రపంచ ఆరోగ్య సంస్థ (World Health Organisation)

14. ICJ ను విస్తరించండి. జ) అంతర్జాతీయ న్యాయ స్థానం (International Court of Justice)

15. USSR ను విస్తరించుము. జ) యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్

16. క్రింది వానిలో సరికాని జత ఏది? జ) డి) యునిసెఫ్ - వాషింగ్ టన్

ఎ) ప్రపంచ ఆరోగ్య సంస్థ – జెనీవా

బి) అంతర్జాతీయ కార్మిక సంస్థ - జెనీవా

సి) యునెస్కో - పారిస్

డి) యునిసెఫ్ - వాషింగ్ టన్

17. బ్రిటన్ వంటి పాశ్చాత్య పెట్టుబడదారీ దేశాలు హిట్లర్ ని "సంతృప్తి పరచడం" అనే నినాదాన్ని ఎందుకు అవలంబించాయి?

జ) సోవియట్ సోషలిజానికి వ్యతిరేక శక్తిగా వుంటుందని

18. రష్యాపై జర్మనీ ఎప్పుడు దాడి చేసింది? జ) 1941

19. జపాన్ అమెరికాపై ఎప్పుడ దాడి చేసింది? జ) 1941

20. రష్యా, అమెరికాలు రెండవ ప్రపంచ యుద్ధంలో ఏ సంవత్సరంలో భాగస్వాములయ్యాయి? జ) 1941

21. వైమర్ గణతంత్రం ఏ దేశంలో ఏర్పడింది? జ) జర్మనీ

22. UNO ను విస్తరించుము. జ) ఐక్య రాజ్య సమితి

23. UNICEF ను విస్తరంచుము. జ) ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి

24. UNESCO ను విస్తరించుము. జ) ఐక్య రాజ్య సమితి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ

25. బ్రిటీష్ మహిళలకు ఎప్పుడు ఓటుహక్కు లభించింది? జ) 1918

26. హిరోషిమా పై అణుబాంబు ఎప్పుడు వేశారు? జ) 1945 ఆగష్టు 6

DCEB VIZIANAGARAM

27. నాగసాకి పై అణుబాంబు ఎప్పుడు వేశారు?     జ) 1945 ఆగష్టు 9

28. ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?   జ) న్యూయార్క్

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

29. మొదటి ప్రపంచయుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

30. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

31. త్రైపాక్షిక కూటమి, మిత్ర రాజ్యాల కూటమిలో ఉన్న సభ్యదేశాలతో ఒక పట్టికను తయారు చేయండి.

32. నానాజాతి సమితి గురించి రాయండి?

33. ఐక్య రాజ్య సమితి యొక్క నాలుగు సిద్ధాంతాలేవి?

34. అంతర్జాతీయ శాంతి ఆకాంక్షను తెలుపుతూ ఏవైనా రెండు నినాదాలు రాయండి?

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

35. 20 వ శతాబ్దాన్ని "తీవ్ర సంచలనాల యుగం" అని పిలవడాన్ని సమర్థించే సంఘటనలను పేర్కొనండి?

36. 20 వ శతాబ్దంలో సంభవించిన ప్రపంచ యుద్ధాల్లో జాతీయ రాజ్యాలు, జాతీయ భావం యుద్ధ కాంక్షను ఎలా ప్రభావితం చేసింది?

37. రెండు ప్రపంచ యుద్ధాలకు దారితీసిన కారణాలేవి?

38. 20 వ శతాబ్ధపు తొలి అర్ధ భాగంలో యుద్ధాలు యొక్క వివిధ ప్రభావాలు ఏమిటి?

DCEB VIZIANAGARAM

# 14 ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం-II

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. రష్యా యొక్క చివరి చక్రవర్తి ఎవరు?     జ) జార్ నికోలస్ II
2. 1917 మార్చి 8న మహిళలు సెయింట్ పీటర్స్ బర్గ్ లో చేపట్టిన ఊరేగింపు ఉద్దేశం ఏమిటి?

   జ) రొట్టె మరియు శాంతి కావాలని కోరారు

3. తోలి రష్యన్ విప్లవం ఎప్పుడు జరిగింది? జ) ఫిబ్రవరి 1917 (గ్రెగోరియన్ క్యాలండర్ ప్రకారం మార్చి 1917)

4. రష్యా జూలియన్ క్యాలెండర్ ను ఏ తేది వరకు అనుసరించింది? జ) 1918 ఫిబ్రవరి 1

5. గ్రెగోరియన్ తేదీలు, జులియన్ తేదీలు కంటే ఎన్ని రోజులు ముందు ఉంటాయి? జ) 13 రోజులు

6. ఫిబ్రవరి విప్లవం గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఎప్పుడు జరిగింది? జ) 1917 మార్చి 12

7. అక్టోబర్ విప్లవం గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఎప్పుడు జరిగింది? జ) 1917 నవంబర్ 7

8. బోల్షివిక్ ల నాయకుడు ఎవరు? జ) వ్లాదిమిర్ లెనిన్

9. రష్యాలో పౌర యుద్ధం ఎప్పుడు జరిగింది? జ) 1918- 1920

10. సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ సమాఖ్య ఎప్పుడు ఏర్పడింది? జ) 1924

11. యు.ఎస్.ఎస్.ఆర్ పంచవర్ష ప్రణాళికలను ఎప్పుడు ప్రవేశ పెట్టింది? జ) 1928

12. రష్యాలో భూముల ఏకీకరణ ఎప్పుడు ప్రారంభమైంది? జ) 1929

13. కొమిన్ టర్న్ లో ముఖ్య పాత్ర పోషించిన భారతీయుడు ఎవరు? జ) ఎం.ఎన్.రాయ్

14. యానిమల్ ఫామ్ అనే వ్యంగ్య నవల రచయిత ఎవరు? జ) జార్జ్ ఆర్వెల్

15. యానిమల్ ఫామ్ నవలలో చిత్రీకరించిన అంశం ఏది? జ) రష్యన్ విప్లవ ఆదర్శాలను నీరుగార్చడాన్ని

16. తీవ్ర ఆర్థిక మాంద్యం యొక్క కాలం ఏది? జ) 1929 నుంచి 1939

17. ఆర్థిక విధానం పురోగమించటంలో ప్రభుత్వానికి కీలక పాత్ర ఉందని అది ప్రభావవంతంగా జోక్యం చేసుకోకపోతే మాంద్యానికి దారితీస్తుందని అన్న ఆర్థిక వేత్త ఎవరు? జ) జె.యం.కీన్స్

18. న్యూడీల్ విధానాన్ని ప్రవేశపెట్టిన అమెరికా అధ్యక్షుడు ఎవరు? జ) ఎఫ్.డి.రూజ్ వెల్ట్

19. తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల అన్ని దేశాల కంటే ఎక్కువగా ప్రభావితం అయిన దేశం ఏది? జ) జర్మనీ

20. జర్మనీ పార్లమెంట్ ను ఏమంటారు? జ) రీచ్ స్టాగ్

21. జర్మనీ లో హిట్లర్ నియంతృత్వం ఏర్పడడానికి దోహదపడిన చట్టం ఏది? జ) ఎనేబ్లింగ్ యాక్ట్

22. జర్మనీ పార్లమెంట్ ఎనేబ్లింగ్ యాక్ట్ ను ఎప్పుడు అమోదించింది? జ) 1933 మార్చి 24

23. గెస్టా పో అంటే ఏమిటి? జ) రహస్య పోలీస్ బృందం

24. ఏ ప్రత్యేక నిఘా, భద్రతా దళాలను జర్మనీ లో ఏర్పరిచారు?

జ) గెస్టాపో (రహస్య పోలీసు బృందం), రక్షణ దళాలు (ఎస్.ఎస్), నేరవిచారణ పోలీసులు, భద్రతా సేవలు (ఎస్.డి)

25. హిట్లర్ అర్థిక పునర్నిర్మాణ బాధ్యతను ఎవరికి అప్పగించాడు? జ) హజాల్మర్ షాకిక్ట్

26. జర్మనీ లో కీన్స్ భావనలను అనుసరించిన ఆర్థిక వేత్త ఎవరు? జ) హజాల్మర్ షాకిక్ట్

27. వోక్స్ వాగన్ అంటే ఏమిటి? జ) ప్రజల కారు

28. రష్యా చేతిలో జర్మనీ ఎప్పుడు ఓడిపోయింది? జ) 1943 స్టాలిన్ గ్రాడ్ యుద్ధంలో

29. జి.డి.ఆర్ ను విస్తరించుము? జ) జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్

30. ఎఫ్.ఆర్.జి ను విస్తరించుము? జ) ఫెడరల్ రిపబిక్ ఆఫ్ జర్మనీ

31. జర్మనీ, జపాన్ దేశాలకు ఏ ప్రణాళిక కింద అమెరికా నిధులను అందజేసింది? జ) మార్షల్ ప్రణాళిక

32. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వెలసిన రెండు అగ్ర రాజ్యాలు ఏవి? జ) అమెరికా, రష్యా

33. హిట్లర్ రచించిన పుస్తకం ఏది? జ) మెయిన్ కాంప్

34. యుద్ధాన్ని నివారించవలసిందిగా హిట్లరుకు విన్నపాన్ని పంపిన భారత జాతీయ నాయుకుడు ఎవరు?

జ) మహాత్మా గాంధీ

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

35. ఎనేబ్లింగ్ యాక్ట్ గురించి రాయండి?

36. యానిమల్ ఫాం గురించి రాయండి?

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

DCEB VIZIANAGARAM

37. జర్మనీలో హిట్లర్ చేపట్టిన సంస్కరణలు గురించి వివరించండి?

38. రష్యాలో లెనిన్ ప్రవేశపెట్టిన సంస్కరణలను రాయండి?

39. ఆర్థిక మాంద్యం గురించి ఆరు వాక్యాలలో సమాధానం రాయండి?

40. న్యూడీల్ విధానం నందలి ముఖ్యాంశాలను పేర్కొనండి?

41. అమెరికాలో రూజ్వెల్ట్ ప్రవేశపెట్టిన సామాజిక భద్రత విధానాలు గురించి రాయండి?

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

42. రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులు తెచ్చింది? అవి ఏవి? వారు సమాజంలో ఎదుర్కొన్న సవాళ్ళు ఏవి?

43. సోవియట్ రష్యాలో జోసెఫ్ స్టాలిన్ ప్రవేశపెట్టిన ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలు గురించి రాయండి?

44. తీవ్ర ఆర్థిక మాంధ్యానికి గురికాకుండా ఉండడం... రష్యా గొప్పగా భావించింది. వ్యాఖ్యానించుము?

45. తీవ్ర ఆర్థిక మాంధ్యం అనగానేమి? ఆర్థిక మాంధ్యం ప్రభావాలను వివరించండి?

46. భారతదేశంలో ప్రస్తుతం సంక్షేమ రాజ్య అమలుకు ఏఏ పథకాలు అమలులో ఉన్నాయో రాయండి?

# 16 భారతదేశ జాతీయోద్యమం- దేశ విభజన, స్వాతంత్ర్యం

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. బ్రిటిష్ వారు భారతదేశంలో మొట్టమొదట సారిగా భారతదేశంలో ఎన్నికలు జరిపిన సంవత్సరం ___ జ) 1937
2. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో బ్రిటిష్ ప్రధాన మంత్రి ఎవరు? జ) విన్ స్టన్ చర్చిల్
3. ముస్లిం లీగ్ ఏర్పడిన సంవత్సరం ? జ) 1906
4. భారతదేశంలో ఎన్నికల కోసం ప్రత్యేక నియోజక వర్గాలను ఈ క్రింది మతం కోసం బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది?

   ఎ) హిందూ బి) క్రైస్తవ సి) ముస్లిం డి) సిక్కు జ) సి) ముస్లిం
5. RSS అనగా ____________ జ) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్
6. "సారే జహాసే అచ్చా, హిందూస్థాన్ హమారా" అనే కవితను రాసిన ఉర్దూ కవి? జ) మహమ్మద్ ఇక్బాల్
7. మన దేశంలో విభజించి- పాలించు సిద్ధాంతాన్ని అమలు చేసిన ఐరోపా దేశం ఏది? జ) సి) ఇంగ్లాండ్

   ఎ) ఫ్రాన్స్ బి) పోర్చుగీసు సి) ఇంగ్లాండ్ డి) డచ్
8. ముస్లిం లీగ్ నాయకుడు ఎవరు? జ) మహమ్మద్ అలీ జిన్నా
9. భారత జాతీయ సైన్యాన్ని స్థాపించిన వ్యక్తి? జ) సుభాష్ చంద్రబోస్
10. బెంగాల్ లో భూస్వాములకు వ్యతిరేకంగా రైతులు చేసిన ఉద్యమం పేరేమిటి? జ) తెభాగ
11. ముస్లిం లీగ్ ప్రత్యక్ష కార్యాచరణ దినంగా ప్రకటించిన రోజు __ జ) 1946 ఆగష్టు 16
12. స్వతంత్ర భారత దేశంలో స్వదేశీ సంస్థానాల విలీనం చేసింది ఎవరు? జ) సర్దార్ వల్లభాయ్ పటేల్
13. గాంధీజీ హత్యకు గురైన తేది? జ) 1948 జనవరి 30

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

14. క్విట్ ఇండియా ఉద్యమం గూర్చి క్లుప్తంగా రాయండి?
15. భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేయడంలో సుభాష్ చంద్ర బోస్ చూపిన చొరవను ప్రశంసించుము?
16. "తెబాగ" ఉద్యమం గురించి రాయండి?
17. "ప్రత్యక్ష కార్యాచరణ" ను ముస్లీం లీగ్ ప్రకటించడానికి దారితీసిన పరిస్థితులను రాయండి?
18. "విభజించు – పాలించు" సిద్ధాంతాన్ని బ్రిటిష్ వారు అమలు చేసిన తీరును గురించి రాయండి?



www.bestsocialteacher.com

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

19. దేశ విభజనకు దారితీసిన పరిస్థితులను గూర్చి వివరించండి?

20. భారత స్వాతంత్ర ఉద్యమ చివరి నాళ్ళల్లో కార్మికులు, రైతుల పాత్రను వివరించండి?

21. దేశ విభజన సామాన్య ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేసిందో వ్యాఖ్యానించుము?

22. 1946-1948 మధ్య భారతదేశంలో చెలరేగిన పలు తిరుగుబాట్లును గురించి రాయండి?

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

23. "స్వతంత్ర భారతదేశంలో స్వదేశీ సంస్థానాల విలీనం అనేది ఒక సవాలు వంటిది" వాఖ్యానించండి?

24. దేశ విభజనకు దారితీసిన వివిధ కారణాల జాబితాను తయారుచేయండి?

25. దేశ విభజనకు ముందు రాజకీయాలలో మతాన్ని ఏవిధంగా ఉపయోగించుకున్నారు?

DCEB VIZIANAGARAM

# 17 స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. భారత రాజ్యాంగ పరిషత్ ఏర్పడిన సంవత్సరం ___ జ) 1946

2. భారత రాజ్యాంగ పరిషత్ కు ఎన్నుకోబడిన మహిళల సంఖ్య ___ జ) 9

3. "ఎవరి ప్రయోజనం కోసమో కాకుండా దేశం మొత్తం గురించి ఆలోచించడానికి మనం ఇక్కడ కూర్చున్నాం" ఈ మాటలు అన్నది ఎవరు?

   ఎ) అంబేద్కర్ బి) నెహ్రూ సి) గాంధీజీ డి) రాజంద్రప్రసాద్ జ) నెహ్రూ

4. రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన తేది? జ) 1949 నవంబర్ 26

5. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తేది ___ జ) 1950 జనవరి 26

6. రాజ్యాంగ ముసాయిదా సంఘం అధ్యక్షుడు ___ జ) డా. బి.ఆర్.అంబేద్కర్

7. జపాన్ పార్లమెంట్ పేరు ? జ) డైట్

8. ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం __ జ) భారత రాజ్యాంగం

9. భారత రాజ్యాంగంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన పదాలు ___ జ) సామ్యవాద, లౌకిక

10. భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చకూడదని సుప్రీం కోర్టు ______ కేసులో తీర్పునిచ్చింది.

జ) కేశవానందభారతి

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

11. భారత రాజ్యాంగ పరిషత్ గురించి రాయండి?

12. ఏక పౌరసత్వం – ద్వంద్వ పౌర సత్వాల మధ్య తేడాను వివరించండి?

13. భారత రాజ్యాంగంలో "అంటరానితనాన్ని" నిషేధించడాన్ని ప్రశంసించండి?

14. భారత రాజ్యాంగాన్ని కాలానుగుణంగా సవరించాల్సి వస్తే పాటించాల్సిన విధానాలను తెల్పండి?

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

15. ఏకీకృత -సమాఖ్య సిద్ధాంతాల మధ్య సారూప్యతను తెల్పండి?

16. భారత రాజ్యాంగం ప్రకారం మనదేశంలో ఏకీకృత లక్షణాలను కొన్నింటిని రాయండి?

17. భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలు గురించి చిన్న వ్యాసం రాయండి?

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

18. "భారత రాజ్యాంగం – దేశ సామాజిక నిర్మాణానికి ఒక పనిముట్టు వంటిది" – నీ అభిప్రాయాన్ని విశదీకరించుము.

19. రాజ్యాంగంలో మౌళిక సూత్రాలు ఉంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడు సామాజిక మార్పు వస్తుంది. ఈ వాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?

DCEB VIZIANAGARAM

# 18 స్వతంత్ర భారతదేశం : 1947-1977

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. రాజ్యాంగం ఎప్పటి నుంచి అమలు లోకి వచ్చింది? జ. 1950, జనవరి 26 న

www.bestsocialteacher.com

2. "రాజకీయాల్లో ఒక వ్యక్తి – ఒక ఓటు, ఒక ఓటు – ఒకే విలువ అన్న సూత్రాన్ని గురించబోతున్నాం. అయితే సామాజిక, ఆర్థిక జీవితంలో మనకున్న సామజిక, ఆర్థిక వ్యవస్థ వల్ల ఒక వ్యక్తి – ఒక విలువ అన్న సూత్రాన్ని తిరస్కరిస్తూనే ఉంటాం" ఈ మాటలు ఎవరు అన్నారు?

జవహర్ లాల్ నెహ్రూ; డా. బి.ఆర్. అంబేద్కర్; మహాత్మా గాంధీ; లాల్ బహదూర్ శాస్త్రి

జ. డా. బి.ఆర్. అంబేద్కర్

3. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సరైనదానిని ఎంపిక చేయండి

A. 1952 లో మొట్టమొదటి ఎన్నికలు జరిగాయి.

B. మొదటి ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ కి 361 స్థానాలు గెలుచుకుంది.

A మాత్రమే సరైనది; B మాత్రమే సరైనది; A, B రెండూ సరైనవే; A, B రెండూ సరికావు.

జ) A మాత్రమే సరైనది

4. ఈ క్రింది భారతదేశ ప్రధానమంత్రులను వరుస క్రమంలో రాయండి.

లాల్ బహదూర్ శాస్త్రి, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ

జ. జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి , ఇందిరాగాంధీ

5. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోరుతూ నిరాహార దీక్ష చేస్తూ చనిపోయిన వ్యక్తి ఎవరు? జ) శ్రీ పొట్టి శ్రీరాములు

6. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ సంఘం లోని సభ్యులు

1. ఫజల్ ఆలి 2. కె.ఎం. ఫణిక్కర్, 3. _______ జ) హృదయనాథ్ కుంజ్రు

7. రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం-1956 ప్రకారం దేశంలో ఎన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి?

జవాబు:- 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు.

8. భారత దేశంలో ప్రస్తుతం ఎన్ని రాష్ట్రాలు, ఎన్ని కేంద్రి పాలిత ప్రాంతాలు ఉన్నాయి?

జ. 28 రాష్ట్రాలు, 8 కేంద్రి పాలిత ప్రాంతాలు

9. NITI Aayog (National Institute for Transforming India Aayog) ఎప్పుడు ఏర్పడింది?

జ. 2015 జనవరి 1 న

10. నీతి ఆయోగ్ కి చైర్మన్ గా ఎవరు ఉంటారు? జ. ప్రధానమంత్రి.

11. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

మొదటి పంచవర్ష ప్రణాళిక : వ్యవసాయ రంగం : : రెండవ పంచవర్ష ప్రణాళిక : ? జ. పారిశ్రామిక రంగం

12. పంచశీల సూత్రాలను రూపొందించిన ప్రధానమంత్రి _______ జ. జవహర్ లాల్ నెహ్రూ

13. సమాచారాన్ని పూరించండి

మొదటి సార్వత్రిక ఎన్నికలు - 1952

రెండవ సార్వత్రిక ఎన్నికలు - 1957

మూడవ సార్వత్రిక ఎన్నికలు - 1962

నాల్గవ సార్వత్రిక ఎన్నికలు - 1967

ఐదవ సార్వత్రిక ఎన్నికలు - ? జ) 1971

14. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

జవహర్ లాల్ నెహ్రూ : 1964 : : లాల్ బహదూర్ శాస్త్రి : ? జ) 1966

DCEB VIZIANAGARAM



www.bestsocialteacher.com

15. హిందీ వ్యతిరేక ఉద్యమం ఏ రాష్ట్రం లో జరిగింది?

పంజాబ్; తమిళనాడు; హర్యానా; మేఘాలయ జ) తమిళనాడు

16. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం : 1956 :: అధికార భాషా చట్టం : ? జ) 1963

17. డి.యమ్.కె. ను విస్తరించండి. జ. ద్రవిడ మున్నేట్ర కజగం

18. SVD ని విస్తరించండి. జ) సంయుక్త విధాయక దళ్

19. తెలంగాణా రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 2 జూన్, 2014 న

20. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

పంజాబ్ రాష్ట్రం : 1966 :: మేఘాలయ రాష్ట్రం : ? జ) 1969

21. పంజాబ్, హర్యానా ల ఉమ్మడి రాజధాని ఏది? జ. ఛండీఘర్

22. క్రింది వాటిని జతపరచండి

i) డి.యమ్.కె. నాయకుడు ( ) a. ఇందిరాగాంధీ

ii) నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ( ) b. యం.జి.రామ చంద్రన్

iii) 1964 లో ప్రధానమంత్రి అయినవారు ( ) c. షేక్ మొహమ్మద్ అబ్దుల్లా

iv) అత్యవసర పరిస్థతిని విధించిన వారు ( ) d. లాల్ బహదూర్ శాస్త్రి

జ) i – b; ii – c; iii – d; iv - a

23. 2019 వరకూ ఏ ఆర్టికల్ ప్రకారం జమ్ముకాశ్మీర్ కి స్వయం ప్రతిపత్తి కల్పించబడింది? జ. 370

24. 1971 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నినాదం ఏది? జ. "గరీబీ హటావో"

25. అత్యవసర పరిస్థితి కాలంలో రాజ్యాంగానికి చేసిన ముఖ్యమైన సవరణ ఎన్నవది? జ. 42 వ సవరణ

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

1. నిరక్షరాస్యత ను ఎన్నికల కమీషన్ ఏవిధంగా అధిగమించింది?
2. భారతదేశంలో ఇటీవల ఏర్పడిన కొత్త రాష్ట్రాలేవి? అవి ఎప్పుడు ఏర్పడ్డాయి?
3. లాల్ బహదూర్ శాస్త్రి లోని నీకు నచ్చిన గుణాలేవి?
4. ప్రచ్ఛన్న యుద్ధం లోని రెండు కూటములేవి? భారతదేశం ఏ కూటమిలో చేరింది?
5. అలీనోద్యమం అంటే ఏమిటి?
6. స్వాతంత్ర్యం తొలినాళ్ళల్లో దేశ నాయకత్వం ముందు ఉన్న సవాళ్ళు ఏమిటి?
7. 1956 లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేసినపుడు గిరిజన భాషలను ఎందుకు పట్టించుకోలేదు?
8. 1967 తర్వాత రాష్ట్రాలకు జరిగిన ఎన్నికలలో ఏ ఏ రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోయింది?
9. సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వాలు ఏవిధంగా ఏర్పడ్డాయి?
10. 1971 లో ఏ దేశంతో భారతదేశం యుద్ధం చేసింది? ఎందుకు చేసింది?

DCEB VIZIANAGARAM

*లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు): దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

11. రాజకీయ వ్యవస్థలో కాంగ్రెస్ ఆధిపత్యానికి దోహదం చేసిన కారణాలను క్లుప్తంగా వివరించండి.
12. రాష్ట్రాల పునఃవ్యవస్థీకృత చట్టం, 1956 గురించి రాయండి.
13. హిందీ వ్యతిరేక ఉద్యమ సమస్యను ఏ విధంగా పరిష్కరించారు?
14. 42 వ రాజ్యాంగ సవరణ లోని ముఖ్యాంశాలేవి?
15. ఇందిరాగాంధీ ని ఏవిధంగా ప్రశంసిస్తావు?

*వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు): దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

16. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో సామాజిక-ఆర్థిక మార్పు తీసుకురావటానికి ఏ చర్యలు చేపట్టారు?
17. 1967 ఎన్నికల తర్వాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్యమైన మార్పులు ఏవి?
18. భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏ విధంగా వెనక్కి తీసుకుపోయింది?
19. "మొదటి ముప్పై సంవత్సరాలు అత్యవసర పరిస్థితితో ముగిసినప్పటికీ, లాభ నష్టాల పట్టిక తయారుచేస్తే తప్పులు కంటే ఒప్పులే ఎక్కువ ఉన్నాయి." దీనిని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
20. అత్యవసర పరిస్థితి కాలంలో ఏ విధమైన సంస్థాగత మార్పులు వచ్చాయి?

# 19 రాజకీయ ధోరణుల ఆవిర్భావం: 1977-2000

*లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు): దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా కాంగ్రెస్ ఏ సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయింది? జ. 1977 ఎన్నికలలో
2. మొట్టమొదటి సారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన భారత రాష్ట్రపతి ఎవరు? జ. నీలం సంజీవరెడ్డి
3. ఈ క్రింది వాటిలో తప్పుగా జత చేయబడినది ఏది?

   భారతీయ లోక్ దళ్ (బి ల్ డి) - ఉత్తరప్రదేశ్

   శిరోమణి అకాలీ దళ్ (యస్ ఎ డి) - పంజాబ్

   ద్రవిడ మున్నేట్ర కజగం (డి ఎంకె) - కర్ణాటక

   జ) ద్రవిడ మున్నేట్ర కజగం (డి ఎంకె) - కర్ణాటక
4. సిపిఐ(ఎం) ను విస్తరింపుము. జ. భారతీయ కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు)
5. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

   1977 : జనతా పార్టీ ప్రభుత్వం : : 1980 : ? జ) కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం
6. మొదటి జతలోని అంశాల మధ్య సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

   మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి : మొరార్జీ దేశాయ్ : : మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వ ప్రధానమంత్రి : ?

   జ) వి.పి. సింగ్

DCEB VIZIANAGARAM

7. ఏదైనా ఒక రాష్ట్రం లో “రాష్ట్రపతి పాలన” రాజ్యాంగం లోని ఏ అధికరణ కింద విధించవచ్చు? జ. 356 వ అధికరణం

8. 1982 లో తెలుగుదేశం పార్టీని ఎవరు స్థాపించారు? జ. N.T. రామారావు

9. AASU ని విస్తరించండి. జ. అఖిల అసోం విద్యార్థి సంఘం (All Assam Students Union)

10. AGP ని విస్తరించండి. జ. అసోం గణ పరిషత్ – Assam Gana Parishad

11. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎప్పుడు హత్యకు గురి అయ్యారు? జ. 1984 అక్టోబరు 31 న

12. తీవ్రవాదులు హత్య చేసిన శిరోమణి అకాలీ దళ్ (ఎస్ ఎ డి) అధ్యక్షుడు ఎవరు? జ) సంత్ లాంగోవాల్

13. భారత దేశంలో టెలికం విప్లవానికి కారకుడైన ప్రధానమంత్రి ఎవరు? జ. రాజీవ్ గాంధీ

14. భారత రాజకీయ చరిత్ర లో ఏర్పడిన మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఏది? జ. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం

15. మండల్ కమీషన్ ఒబిసిలకు ప్రభుత్వ ఉద్యోగాలలో ఎంత శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేసింది?

జ. 27%

16. U P A ని విస్తరించండి. జ. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్

17. నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్ కి నేతృత్వం వహిస్తున్న పార్టీ ఏది? జ. భారతీయ జనతా పార్టీ

18. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ కి నేతృత్వం వహిస్తున్న పార్టీ ఏది? జ. భారత జాతీయ కాంగ్రెస్

19. పార్టీ విధానాలను బట్టి ఈ క్రిందివాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.

భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ); భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు (సిపిఎం);

భారతీయ జనతా పార్టీ; రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ

జ. భారతీయ జనతా పార్టీ

20. జూన్, 1978 లో “ఆపరేషన్ బర్గా” ను ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు? జ. పశ్చిమ బెంగాల్

21. క్రిందివాటిని సరిగా జత చేయండి.

i) వి.పి. సింగ్ – a) సరళీకృత ఆర్థిక విధానాలు

ii) పి.వి.నరసింహారావు – b) తీవ్రవాద సిక్కుల బృందానికి నాయకుడు

iii) ఎల్ కె అద్వానీ – c) మండల కమిషన్ సిఫార్సులు

iv) భింద్రేన్ వాలా – d) రథాయాత్ర

జ) i – c; ii – a; iii – d; iv - b

22. 73వ, 74 వ రాజ్యాంగ సవరణలను ఎప్పుడు చేసారు? జ. 1992 లో

23. LTTE ని విస్తరించండి. జ. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం

24. మన దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు ఎప్పటి నుండి అమలులో కి వచ్చాయి? జ. 1991 నుండి.

25. ఈ క్రిందివారిని వారు ప్రధానమంత్రిగా పనిచేసిన కాలాన్ని బట్టి కాలక్రమంలో అమర్చండి.

హెచ్. డి. దేవెగౌడ; పి వి నరసింహారావు; వి పి సింగ్; రాజీవ్ గాంధీ; ఎ.బి. వాజ్ పేయి

జవాబు:- రాజీవ్ గాంధీ; వి పి సింగ్; పి వి నరసింహారావు; ఎ.బి. వాజ్ పేయి; హెచ్. డి. దేవెగౌడ

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

1. రాష్ట్రాలు మరింత స్వయం ప్రతిపత్తి కోసం ఎందుకు ఉద్యమించాల్సి వచ్చింది? భారత దేశంలో జరిగిన దీని కోసం జరిగిన మూడు ఉద్యమాలేవి?

2. ఎన్. టి. రామారావు లోని ఏ గుణాలు నీకు నచ్చాయి?

DCEB VIZIANAGARAM

3. అస్సాం ఉద్యమం యొక్క ప్రధాన కోరికలేమిటి?
4. ఈశాన్య రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలను నియమించడానికి కారణాలేమిటి?
5. పేదలకు అభివృద్ధి ఫలాలు అందేలా చేయటానికి రాజీవ్ గాంధీ తీసుకున్న చర్యలేమిటి?
6. దేశంలో శాంతి ని నెలకొల్పడానికి రాజీవ్ గాంధీ ఎవరెవరితో ఎప్పుడు ఒప్పందాలు కుదుర్చుకున్నాడు?
7. రెండు ప్రాంతీయ పార్టీలను, రెండు జాతీయ పార్టీలను రాయండి.
8. విధాన పక్షపాతం అంటే ఏమిటి?
9. ఆపరేషన్ బర్గా అంటే ఏమిటి?
10. సంకీర్ణ ప్రభుత్వం అనగా నేమి? ఒక ఉదాహరణ ఇమ్ము.

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

11. నీలం సంజీవ రెడ్డి గురించి రాయండి.
12. రాష్ట్రపతి పాలన గురించి రాయండి.
13. 73, 74 రాజ్యాంగ సవరణల ప్రాముఖ్యత ఏమిటి?
14. భారతదేశంలో సరళీకృత ఆర్థిక విధానం గురించి రాయండి.
15. సంకీర్ణ రాజకీయాల వల్ల ప్రభుత్వం బలహీనపడిందని కొంతమంది భావిస్తుండగా, దానివల్ల ఏ ఒక్క పార్టీ తన విధానాన్ని దేశం మీద రుద్దకుండా చేసిందని కొంతమంది భావిస్తారు. వ్యాఖ్యానించండి.

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

16. రాజకీయ ఉద్దేశాలకు మతాన్ని వాడుకుంటున్నారు అనడానికి నిదర్శనాలు రాయండి.
17. స్వాతంత్ర్యానంతర రెండవ దశలో పార్టీ వ్యవస్థలో ప్రధాన మార్పులను గుర్తించండి.
18. ప్రాంతీయ ఆకాంక్షాలు ప్రాంతీయ పార్టీల ఏర్పాటుకు ఎలా దారి తీశాయి? రెండు దశలలోని పోలికలు, తేడాలను వివరించండి.
19. వివిధ ప్రాంతీయ ఆకాంక్షలు సాంస్కృతిక, ఆర్థిక కోణాలను ఏ విధంగా ఉపయోగించుకుంటాయి?
20. పంజాబ్ ఆందోళన గురించి రాయండి.

DCEB VIZIANAGARAM

# 20 ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం

***లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు):*** *దిగువ ప్రశలకు ఒక పదంలో సమాధానం రాయండి.*

1. ప్రచ్ఛన్న యుద్ధం ఈ క్రింది సంవత్సరాల మధ్య ప్రపంచ దేశాల మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టించింది

1945 – 1991; 1945-2000; 1939-1945; 1939- 1995 జ) 1945- 1991



www.bestsocialteacher.com

2. ప్రచ్ఛన్న యుద్ధానికి సంబంధించి ఈ క్రిందివానిలో ఏ వాక్యం సరైనది కాదు?

U.S., U.S.S.R. రెండూ విరోధ శిబిరాలుగా మారడం

U.S., U.S.S.R. ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొన్నాయి

రెండు శిబిరాల మధ్య ఆయుధ పోటీ ఏర్పడింది.

రెండు శిబిరాల మధ్య సిద్ధాంతపరమైన విభేదాలు ఉన్నాయి.

జ) U.S., U.S.S.R. ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొన్నాయి

3. చైనా ఈ క్రింది సంవత్సరంలో కమ్యూనిస్టు రిపబ్లిక్ గా అవతరించింది

1948; 1947; 1949; 1950 జ) 1949

4. NATO ను విస్తరించండి జ) ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (North Atlantic Treaty Organisation)

5. NAM ను విస్తరించండి. జ) అలీనోద్యమం Non-Aligned Movement

6. ఈ క్రిందివానిలో ఏది సరైనది కాదు?

UNO ప్రధాన కార్యాలయం – న్యూయార్క్

UNESCO ప్రధాన కార్యాలయం - పారిస్

UNICEF ప్రధాన కార్యాలయం - న్యూయార్క్

అంతర్జాతీయ న్యాయస్థానం - జెనీవా

జ) అంతర్జాతీయ న్యాయస్థానం - జెనీవా

7. ఇవ్వబడిన దేశాలను అవి ఉన్న స్థానం ఆధారంగా పశ్చిమ నుండి తూర్పుకు అమార్చండి.

ఈజిప్టు, అమెరికా, చైనా, ఫ్రాన్సు

జ) అమెరికా, ఫ్రాన్సు, ఈజిప్టు, చైనా

DCEB VIZIANAGARAM

8. రెండవ ప్రపంచ యుద్ధం జరగడం వలన ఎక్కువగా లాభం పొందిన దేశం _____ జ) అమెరికా

9. ఇండియా, చైనాల మధ్య బఫర జోన్ గా _________ ఉంది. జ) టిబెట్

10. సూయజ్ కెనాల్ ను జాతీయం చేసినవారు _______ జ) నాజర్

11. 2014 సంవత్సరం నాటికి ఐక్యరాజ్యసమితిలో సభ్యదేశాల సంఖ్య _____ జ) 193

12. చేగువెరా నాయకత్వంలో ఉద్యమం జరిగిన ప్రాంతం _________ జ) లాటిన్ అమెరికా

13. సమాచారాన్ని పూరించండి

హారీ ట్రుమన్ – అమెరికా,

అబ్దుల్ నాజర్ – ఈజిప్టు



www.bestsocialteacher.com

సుకర్నో - ఇండోనేషియా

యాసర్ అరాఫత్ - ? జ) పాలస్తీనా

14. ఈ క్రిందివానిలో భిన్నమైనది

నెహ్రూ, అబ్దుల్ నాజర్, హారీ ట్రుమన్, సుకర్నో జ) హారీ ట్రుమన్

15. USSR ______ సంవత్సరంలో విచ్ఛిన్నమైనది జ) 1991 లో

16. యూదులు పాలస్తీనాని __________ గా పరిగణిస్తారు. జ) వాగ్దత్త భూమి

17. POK ను విస్తరించుము జ) పాక్ ఆక్రమిత కాశ్మీరు (Pakistan Occupied Kashmir)

18. ఐక్య రాజ్య సమితి ప్రస్తుత సెక్రటరీ జనరల్ _________ జ) ఆంటోని గుటేరస్

19. అరబ్ జాతీయవాదం, సోషలిజం సిద్ధాంతలతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ________ జ) సద్దాం హుస్సేన్

***అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు) :*** *దిగువ ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.*

20. అమెరికా అధ్యక్షుడు హారీ ట్రమన్ "యుద్ధం వలన మనం ప్రపంచంలో కెల్లా శక్తివంతమైన దేశంగా అవిర్భవించాం – చరిత్ర మొత్తంలోనే ఇంతటి శక్తిమంత దేశం మరొకటి లేదు" అని అన్నారు. వ్యాఖ్యానించండి.

21. వీటో అధికారం గురించి వివరించండి?

22. ప్రచ్ఛన్న యుద్ధం అంటే ఏమిటి?

23. కేవలం ఐదు దేశాలు మాత్రమే వీటో అధికారాన్ని అనుభవించడాన్ని నీవు సమర్థిస్తావా? వ్యతిరేకిస్తావా? ఎందుకు?

24. రెండు ధృవాల, ఏక ధృవ ప్రపంచం అన్న పదాలను వివరింపుము.

DCEB VIZIANAGARAM

***లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు రెండు నుండి నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.*

25. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ అధికారంలో ఎటువంటి మార్పులు వచ్చాయి?

26. సైనిక ఒప్పందాలతో అగ్రరాజ్యాలు ఎలా లాభపడ్డాయి?

27. భారతదేశం, పాకిస్తాన్ ల అభివృద్ధికి రెండు దేశాల మధ్య శాంతి అవసరం ఏమిటి?

28. ప్రచ్ఛన్న యుద్ధం వల్ల ఆయుధపోటీ, ఆయుధ నియంత్రణ రెండూ ఎలా జరిగాయి?

29. ప్రపంచ ఘర్షణలకు కేంద్రంగా పశ్చిమ ఆసియా ఎందుకు మారింది?


30. "శ్రీలంక లో జాతి వైరుధ్యాలు భారతదేశంలో దాని సంబంధాలను ప్రభావితం చేశాయి". వివరించండి

***వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు):*** *దిగువ ప్రశ్నలకు నాలుగు నుండి ఎనిమిది వాక్యాలలో సమాధానం రాయండి.*

31. కేవలం సైనిక ఒప్పందాల నేపథ్యంలోనే కాకుండా ఆర్థిక విధానాల నేపథ్యంలో కూడా అలీనోద్యమం ఏర్పడింది. దీనిని సమర్థించండి.

32. 20 వ శతాబ్దం చివరి నాటికి ఒక్క దేశమే ప్రపంచం మీద పెత్తనం వహిస్తోంది. ఈ నేపథ్యంలో అలీనోద్యమం పాత్ర ఏమై ఉంటుంది?

పట నైపుణ్యాల ప్రాక్టీస్ బుక్ లెట్ కోసం QR CODE పైన క్లిక్ చేయండి లేదా QR CODE ని స్కాన్ చేయండి.




# పట నైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలపై ప్రశ్నలు

# భారతదేశ పట నైపుణ్యాలపై ప్రశ్నలు



**లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు)**

1. దిగువ రాష్ట్రాలను తూర్పు నుంచి పశ్చిమానికి అమర్చండి : గుజరాత్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్


**Ans:** అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్

2. దిగువ పర్వతాలను ఉత్తరం నుండి దక్షిణానికి అమర్చండి : నీలగిరి, ఆరావళి, సాత్పురా, కార్డిమం

**Ans:** ఆరావళి, సాత్పురా, నీలగిరి, కార్డిమం

3. దిగువ భారతదేశ పటంలో గుర్తించబడిన కేంద్రపాలిత ప్రాంతం ఏది?

**Ans:** లడక్




4. దిగువ భారతదేశ పటంలో గుర్తించిన నది పేరు ఏమిటి?

**Ans:** కృష్ణా నది



5. దిగువ పటాన్ని పరిశీలించి, అక్షాంశాల పరంగా భారతదేశం ఏ అర్ధగోళం లో కలదు?


**Ans:** ఉత్తర అర్ధగోళం




DCEB VIZIANAGARAM

**అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు):**

**6. దిగువ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.**





పటం 2 : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

i. యమున నది ఒడ్డున గల నగరం ఏది? **Ans:** ఢిల్లీ

ii. లక్నో ఏ నది ఒడ్డున కలదు? **Ans:** గోమతి


**7. దిగువ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.**




i. ఏవేని రెండు అత్యధిక మానవాభివృద్ధి గల దేశాలను రాయండి? **Ans:** అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా

Ii. భారతదేశం ఏ మానవాభివృద్ధి సమూహంలో గలదు? **Ans:** మధ్యస్థ

8. *దిగువ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*





i. భారత దేశ భౌగోళిక స్వరూపాలకు, ఆ ప్రాంత జనసాంద్రతకు గల సంబంధాన్ని కనుగొనండి?

**Ans:** పర్వత ప్రాంతాలు తక్కువ జనసాంద్రతను కలిగి ఉండగా, మైదాన ప్రాంతాలు ఎక్కువ జనసాంద్రతను కలిగి వున్నాయి.

ii. దేశవ్యాప్తంగా ప్రధాన పట్టణ కేంద్రాలను గుర్తించండి. నగరాల్లో అధిక జనాభా సాంద్రతను మీరు ఎలా వివరిస్తారు?

**Ans:** ముంబాయ్, న్యూ ఢిల్లీ, కోల్ కతా. ఈ నగరాల మైదాన ప్రాంతంలో ఉండటం వలన, చారిత్రకంగా అభివృద్ధి చెందడం వలన అధిక జనసాంద్రతను కలిగియున్నాయి.

9. *దిగువ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*




i. జనవరిలో 10 డిగ్రీల సెం. సగటు ఉష్ణోగ్రతలు నమోదైన రాష్ట్రాలు ఏవి?


**Ans:** జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాంచల్, సిక్కిం

ii. 25 డిగ్రీల సెం.నమోదైన పరిసర ప్రాంతాలలో 2౦ డిగ్రీల సెం. వృత్తం ఏర్పడటానికి కారణం?

**Ans:** ఆ ప్రాంతాలు పర్వత ప్రాంతాలు కావటం

**లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):**

*10. దిగువ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*




i. భారతదేశం తో సరిహద్దు గల ఏవేని రెండు దేశాలను రాయండి?

**Ans:** పాకిస్థాన్, చైనా

ii. భారతదేశానికి పూర్తిగా దక్షిణాన గల అక్షాంశం ఏది?

**Ans:** 8 డిగ్రీల 4 ని. ఉత్తర అక్షాంశం

*11. పై పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*

i. భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఏది?

**Ans:** 82 డిగ్రీల 30 ని. తూర్పు రేఖాంశం

ii. భారతదేశ తూర్పు, పశ్చిమ చివరల మధ్య దూరం ఎంత?

**Ans:** 2933 కి.మీ.

*12. పై పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*

i. భారతదేశానికి పూర్తిగా తూర్పున గల రేఖాంశం ఏది?


**Ans:** 97 డిగ్రీల 25 ని. తూర్పు రేఖాంశం

ii. భారతదేశానికి పూర్తిగా పశ్చిమాన గల రేఖాంశం ఏది?

**Ans:** 68 డిగ్రీల 7 ని. తూర్పు రేఖాంశం

DCEB VIZIANAGARAM

*13. దిగువ పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*




పటం 3 : ద్వీపకల్ప పీఠభూమి, కనుమలు కొండలు

i. పగుల లోయలో ప్రవహించు నది ఏది?

Ans: నర్మద

ii. ఖనిజ సంపదకు ప్రసిద్ధి చెందిన పీఠభూమి?

Ans: చోటా నాగపూర్ పీఠభూమి

*14. పై పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*

i. మాల్వా పీఠభూమి దక్షిణపు సరిహద్దు ఏది?

Ans: వింధ్య శ్రేణి

ii. భారతదేశ వాయువ్యన గల పర్వత శ్రేణి?

Ans: ఆరావళి

*15. పై పటాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలను రాయండి.*

i. ఖనిజ సంపదకు ప్రసిద్ధిగాంచిన పీఠభూమి?

Ans: చోటా నాగపూర్

iii. ద్వీపకల్ప పీఠభూమి ఉత్తర భాగం?

Ans: మాల్వా పీఠభూమి

DCEB VIZIANAGARAM


**వ్యాస రూప సమాధాన ప్రశ్నలు (4 మార్కులు):**

*1. భారతదేశ అవుట్ లైన్ పటంలో దిగువ ప్రదేశాలను గుర్తించండి.*

i) సూర్యోదయం మొదటిగా అగు రాష్ట్రం
ii) విద్యా విప్లవం సంభవించిన రాష్ట్రం
iii) గుజరాత్
iv) అండమాన్ నికోబర్ దీవులు

(లేదా)

v) కచార్ కొండలు గల రాష్ట్రం
vi) ప్రవాళ భిత్తికలచే ఏర్పడిన కేంద్రపాలిత ప్రాంతం
vii) రాజస్థాన్
viii) లడక్






www.bestsocialteacher.com

2. *భారతదేశ అవుట్ లైన్ పటంలో దిగువ ప్రదేశాలను గుర్తించండి.*


i) మాక్ డోక్ డింపెప్ లోయ గల రాష్ట్రం

ii) భారత ప్రామాణిక రేఖాంశం పోవు నగరం iii) ముంబాయి iv) పుదుచ్చేరి

(లేదా)

v) కార్డిమం కొండలు గల రాష్ట్రం

vi) అగ్ని పర్వత ఉద్భవం వలన ఏర్పడిన కేంద్రపాలిత ప్రాంతం vii) పంజాబ్ viii) బీహార్






www.bestsocialteacher.com

*3. భారతదేశ అవుట్ లైన్ పటంలో దిగువ ప్రదేశాలను గుర్తించండి.*

i) భారతదేశానికి దక్షిణాన చిట్టచివర గల అక్షాంశం
iii) భారత ప్రామాణిక రేఖాంశం iii) K2 iv) సిమ్లా

(లేదా)

v) భారతదేశం మధ్య గుండా పోవు ప్రధాన అక్షాంశం
vi) భారతదేశ ప్రధాన భూభాగానికి దక్షిణాన చిట్టచివరి ప్రాంతం vii) న్యూఢిల్లీ viii) చెన్నై

*4. భారతదేశ అవుట్ లైన్ పటంలో దిగువ ప్రదేశాలను గుర్తించండి.*

i) భారతదేశానికి పశ్చిమాన చిట్టచివరి ప్రాంతం ii) భారతదేశాన్ని, శ్రీలంకను వేరు చేయు జలసంధి
iii) నంగ పర్వతం iv) లూని నది

(లేదా)

v) జల భాగంలో భారతదేశానికి దగ్గరిగా గల దేశం
vi) మూడు సముద్రాల కలయిక గల ప్రదేశం vii) నర్మదా నది viii) ఎవరెస్ట్ శిఖరం

*5. భారతదేశ అవుట్ లైన్ పటంలో దిగువ ప్రదేశాలను గుర్తించండి.*

i) భారతదేశంలో గొప్ప ఎడారి ii) ద్వీపకల్ప నదులలో రెండవ పెద్ద నది
iii) కోరమండల్ తీరం iv) అమరావతి

(లేదా)

v) ఆంధ్ర ప్రదేశ్ లో మంచి నీటి సరస్సు
vii) ద్వీపకల్ప నదులలో పొడవైన నది vii) పశ్చిమ కనుమలు viii) అనైముడి

*6. భారతదేశ అవుట్ లైన్ పటంలో దిగువ ప్రదేశాలను గుర్తించండి.*


i) భారతదేశంలో పురాతన పర్వతాలు ii) ఒడిస్సాలో గల సరస్సు
iii) కెనరా తీరం iv) ఊటి

(లేదా)

v) భారతదేశంలో నవీన పర్వతాలు
viii) థార్ ఎడారిలో ప్రవహించు నది vii) మిష్మి కొండలు viii) జస్కార్ శ్రేణి

DCEB VIZIANAGARAM

# ప్రపంచ పట నైపుణ్యాలపై ప్రశ్నలు



## లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు)

1. దిగువ దేశాలను పశ్చిమం నుండి తూర్పునకు అమర్చండి: జపాన్, ఇటలీ, రష్యా, అమెరికా


   **Ans:** అమెరికా, ఇటలీ, రష్యా, జపాన్

2. దిగువ ప్రాంతాలను తూర్పు నుండి పశ్చిమానికి అమర్చండి: న్యూయార్క్, సెయింట్ పీటర్స్ బర్గ్, న్యూ ఢిల్లీ, జెనివా

   **Ans:** న్యూ ఢిల్లీ, సెయింట్ పీటర్స్ బర్గ్, జెనివా, న్యూయార్క్


3. దిగువ ప్రపంచ పటంలో గుర్తించిన దేశం ఏది?

   **Ans:** అమెరికా



4. దిగువ ప్రపంచ పటములో గుర్తించబడిన ఖండం ఏది?

   **Ans:** ఆఫ్రికా



5. దిగువ ప్రపంచ పటములో గుర్తించబడిన నగరం ఏది?


   **Ans:** న్యూ ఢిల్లీ



DCEB VIZIANAGARAM

## అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

*6. దిగువ పటమును చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




i. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జర్మనీ సామ్రాజ్యంలోని ఏవేని రెండు దేశాల పేర్లను రాయండి?

**Ans:** నార్వే, ఇటలీ

ii. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్ర రాజ్య కూటమిలోని దేశాలను రాయండి?

**Ans:** బ్రిటన్, ఐస్ లాండ్

*7. పై పటమును చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*

i. ఈ పటము దేనిని గురించి తెలియజేస్తుంది?


**Ans:** రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ సామ్రాజ్యం

ii. ఈ పటములో చూపబడిన ఖండం ఏది?

**Ans:** ఐరోపా

DCEB

*8. దిగువ పటాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




i. జపాన్ నియంత్రణలో లేని దేశాల పేర్లను రాయండి.

**Ans:** భారతదేశం, ఆస్ట్రేలియా

ii. జపాన్ నియంత్రణలో గల దేశాల పేర్లను రాయండి.

**Ans:** కొరియా, తైవాన్

*9. పై పటాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*

i. డచ్ ఈస్ట్ ఇండీస్ ఏ దేశాన్ని పరిపాలించింది? **Ans:** ఇండోనేషియా

ii. పై పటకు ఏ అంశాన్ని తెలియజేస్తుంది? **Ans:** 1942లో జపాన్ నియంత్రణలో ఉన్న ప్రాంతం

*10. పై పటాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*

i. పై పటములో గల సముద్రాల పేర్లను రాయండి.


**Ans:** టాస్ మాన్ సముద్రం, తిమోర్ సముద్రం

ii. పై పటము లో ఏ ఖండము చూపబడుతుంది?

**Ans:** ఆసియా

## లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

*11. దిగువ పటాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




పటం 1 : రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలను చూపించే పటం.


i. దిగువ పటము ఏ అంశాన్ని తెలియజేస్తుంది?

**Ans:** రాష్ట్రాల పునఃవ్యస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలు

ii. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణకు ముందు ఆంధ్ర ప్రదేశ్ లో భాగం కాని ప్రాంతం?

**Ans:** హైద్రాబాద్ (తెలంగాణా)

*12. దిగువ పటాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




పటం 1 : ప్రచ్ఛన్న యుద్ధంలో సైనిక ఒప్పందాలు



www.bestsocialteacher.com


i. 1968 లో నాటో నుండి విరమించుకున్న దేశం?

Ans: అల్బేనియ

ii. 1952 లో నాటోలో చేరిన దేశాలు?

Ans: గ్రీస్, టర్కీ


*13. దిగువ పటాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




i. ఈ పటము ప్రకారం ఏ దేశం తమ భూభాగాన్ని క్రమేన కోల్పోయింది? Ans: పాలస్తీనా

ii. యూదుల ప్రత్యేక దేశం ఏది? Ans: ఇజ్రాయిల్

*14. పై పటాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




i. సర్దార్ సరోవం అనకట్ట ఏ రాష్ట్రంలో కలదు? Ans: గుజరాత్

ii. నర్మదా నది జన్మస్థానం? Ans: అమరకంటక్


వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)

*15. దిగువ ప్రదేశాలను క్రింది ఇవ్వబడిన ప్రపంచ పటలులో గుర్తించండి.*

i. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం గల నగరం
ii. సోషలిస్ట్ విప్లవం సంభవించిన దేశం
iii. జర్మనీ iv. నాగసాకి

(లేదా)

v. నానాజాతి సమితి ప్రధాన కార్యాలయం గల నగరం
vi. మిత్ర రాజ్యకూటమికి నాయకత్వం వహించిన దేశం
vii. ఆస్ట్రేలియా viii. సెయింట్ పీటర్స్ బర్గ్




*16. దిగువ ప్రదేశాలను క్రింది ఇవ్వబడిన ప్రపంచ పటలులో గుర్తించండి.*

i. 1918 లో మహిళలకు ఓటు హక్కు కల్పించిన దేశం
ii. పంచవర్ష ప్రణాళికలను అమలు చేసిన మొదటి దేశం
iii. అమెరికా iv. భారతదేశం

(లేదా)

v. యునెస్కో ప్రధాన కార్యాలయం గల నగరం
vi. అంతర్జాతీయ న్యాయస్థానం గల దేశం
vii. జపాన్ viii. బంగ్లాదేశ్

*17. దిగువ ప్రదేశాలను క్రింది ఇవ్వబడిన ప్రపంచ పటములో గుర్తించండి.*

i. తీవ్ర ఆర్థిక మాంద్యం వలన ప్రభావం కాని దేశం

ii. యునిసెఫ్ కేంద్ర కార్యాలయం గల నగరం

iii. ఇటలీ iv. యునైటెడ్ కింగ్ డమ్

(లేదా)

v. తీవ్ర ఆర్థిక మాంద్యం వలన ఎక్కువుగా ప్రభావితం అయిన దేశం

vi. అలీన దేశాల మొదటి సమావేశం జరిగిన నగరం

vii. చైనా viii. కెన్యా

*18. దిగువ ప్రదేశాలను క్రింది ఇవ్వబడిన ప్రపంచ పటములో గుర్తించండి.*

i. త్రిరాజ్య కూటమికి నాయకత్వం వహించిన దేశం

ii. FAO ప్రధాన కార్యాలయం గల నగరం

iii. ఆస్ట్రియా iv. మాస్కో

(లేదా)

v. మిత్ర రాజ్య కూటమికి నాయకత్వం వహించిన దేశం

vi. అలీన దేశాల మొదటి సమావేశం జరిగిన దేశం

vii. పోలాండ్ viii. హిరోషిమా

*19. దిగువ ప్రదేశాలను క్రింది ఇవ్వబడిన ప్రపంచ పటములో గుర్తించండి.*

i. వైమర్ గణతంత్రం ఏర్పడిన దేశం

ii. అంగోలాను పాలించిన దేశం

iii. కాంగో iv. శ్రీలంక

(లేదా)

v. కొత్త ఒప్పందంతో సంబంధం గల దేశం

vi. బాండుంగ్ సమావేశం జరిగిన దేశం

vii. అంగోలా viii. ది హేగ్

*20. దిగువ ప్రదేశాలను క్రింది ఇవ్వబడిన ప్రపంచ పటములో గుర్తించండి.*

i. పౌర యుద్ధం చోటుచేసుకున్న దేశం

ii. భారతదేశ రాజధాని

iii. పాకిస్థాన్ iv. యుగోస్లేవియా

(లేదా)

v. యుదుల ప్రత్యేక దేశం

vi. బ్రిటన్ రాజధాని

vii. పాలస్తీనా viii. బెల్జియం


DCEB VIZIANAGARAM

# సమాచార నైపుణ్యాలపై ప్రశ్నలు

**లక్ష్యాత్మక ప్రశ్నలు (1 మార్కు)**

*1. దిగువ పట్టిక ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి.*

| పట్టిక 3 : కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం | |
|---|---|
| రాష్ట్రం | 2012 సం॥లో తలసరి ఆదాయం (రూ..లో) |
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్‌ప్రదేశ్ | 74,000 |
| బీహార్ | 25,000 |




DCEB VIZIANAGARAM

*2. దిగువ పట్టికను చదివి, క్రింది ప్రశ్నకు సమాధానం రాయండి.*

| పట్టిక 4 : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు | | | |
|---|---|---|---|
| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |


- మానవాభివృద్ధి అధికంగా గల రాష్ట్రం? **Ans:** హిమాచల్ ప్రదేశ్


*3. దిగువ పట్టికను ఆధారంగా 'పై' గ్రాఫ్ ను గీయండి.*

**పట్టిక 2 : వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల పాత్ర**

| రంగం | వాటా (మొత్తంలో శాతం) | |
|---|---|---|
| | ఉపాధి | స్థూలజాతీయ ఉత్పత్తి |
| వ్యవస్థీకృత | 8 | 50 |
| అవ్యవస్థీకృత | 92 | 50 |
| మొత్తం | 100 | 100 |

Ans:





*4. దిగువ క్లైమో గ్రాఫ్ ను చదివి, దిగువ ప్రశ్నకు సమాధానం రాయండి.*

- అత్యధిక వర్షపాతం నమోదైన నెలలు ఏవి?

  Ans: జులై, ఆగష్టు




DCEB VIZIANA

**అతి లఘు సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)**

5. దిగువ పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

పట్టిక 5 : 2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

i. భారతదేశం కంటే మానవాభివృద్ధిలో మెరుగైన స్థాయిలో గల దేశం ఏది? **Ans:** శ్రీలంక

ii. భారతదేశం కంటే తలసరి ఆదాయం తక్కువుగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణంలో మెరుగుగా గల దేశం ఏది?

**Ans:** బంగ్లాదేశ్, నేపాల్

6. పై పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

i. తలసరి ఆదాయం తక్కువుగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణం ఎక్కువుగా వుండటానికి కారణమై వుండవచ్చు?

**Ans:** ప్రభుత్వం మంచి ఆరోగ్య సదుపాయాలను కల్పించి ఉండవచ్చు.

ii. మానవాభివృద్ధి సూచికలో ప్రధాన అంశాలు ఏవి? **Ans:** తలసరి ఆదాయం, ఆయుఃప్రమాణం, విద్య

7. దిగువ పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కింది పట్టిక భారత దేశంలో 1972-73లోనూ, తిరిగి 2009-10 అంటే 37 ఏళ్ల తర్వాత ఏ రంగంలో ఎంత మంది ఉపాధి పొందుతున్నారో తెలియచేస్తుంది.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |

i. పై పట్టిక ద్వారా మీరు గమనించిన ప్రధాన మార్పులు ఏమిటి?

**Ans:** 1972-73, 2009-10 మధ్య కాలంలో వ్యవసాయరంగంలో ఉపాధి తగ్గగా, పారిశ్రామిక సేవా రంగాలలో ఉపాధి పెరిగినది.


DCEB VIZIANAGARAM

ii. ఈ మార్పులకు కారణాలు ఏమిటి?

**Ans:** వ్యవసాయ రంగం లాభదాయకంగా లేకపోవటం మరియు పారిశ్రామిక సేవా రంగాలు విస్తరించి ఉపాధి అవకాశాలు పెరగటం.

**లఘు సమాధాన ప్రశ్నలు (4 మార్కులు)**

***8. దిగువ 'పై' గ్రాఫ్ ను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.***





i. సేవా రంగంలోని ఉప రంగాలు ఏవి?

**Ans:** i. వ్యాపారం, హోటళ్ళు, రవాణా, ప్రసారాలు, ii. ఆర్థిక, బీమా, స్థిరాస్థి, iii. ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు

ii. సేవా రంగంలో ఏ ఉప రంగం స్థూల దేశీయోత్పత్తికి అధిక వాటాను సమకూర్చుతుంది?

**Ans:** వ్యాపారం, హోటళ్ళు, రవాణా, ప్రసారాలు

***9. దిగువ క్లైమో గ్రాఫ్ ను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.***



i. జైపూర్ లో అత్యంత వేడి గల నెలలు? **Ans:** మే, జూన్

ii. చెన్నైలో అత్యధిక వర్షపాతం గల నెల? **Ans:** నవంబర్

*10. పై క్లైమో గ్రాఫ్ ను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*

i. వర్షపాతం పొందడంలో చెన్నైకి, జైపూర్ కు మధ్య తేడాను రాయండి? **Ans:** చెన్నై ఈశాన్య రుతుపవన కాలంలో అత్యధిక వర్షపాతం పొందగా, జైపూర్ నైరుతి రుతుపవన కాలంలో అధిక వర్షపాతాన్ని పొందుచున్నది.

ii. చెన్నైలో సంవత్సరం పొడుగున ఒకే రకమైన ఉష్ణోగ్రతలు నమోదవటానికి కారణం ఏమిటి?


**Ans:** చెన్నై సముద్ర తీరంలో ఉండటం వలన

11. *దిగువ పట్టిక ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి.*

పట్టిక 4 : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు


| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

**Ans:**



**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)**

*12. క్రింద ఇవ్వబడిన బార్ గ్రాఫ్ ను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




i. 16 వ శతాబ్దంలో యుద్ధ మరణాల సంఖ్య?

**Ans:** 1.6 మిలియన్లు

ii. ప్రతీ శతాబ్దంకి యుద్ధ మరణాల సంఖ్య పెరగటానికి కారణం ఏమై ఉండవచ్చు?

**Ans:** సాంకేతికత అభివృద్ధి చెందటం

iii. ఏ శతాబ్దం నుంచి ఏ శతాబ్దానికి మధ్య ప్రతి వెయ్యి మందికి యుద్ధ మరణాలు తగ్గాయి?

**Ans:** 17 వ శతాబ్దం నుండి 18 వ శతాబ్దం మధ్య

iv. ఈ బార్ గ్రాఫ్ ఏ అంశాన్ని తెలియజేస్తుంది?

**Ans:** 1500 – 1999 మధ్య యుద్ధ మరణాలు

*13. క్రింద ఇవ్వబడిన పట్టికను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




i. రష్యాపై జర్మనీ దండెత్తిన సంవత్సరం ?

**Ans:** 1941

ii. ఐక్యరాజ్య సమితి స్థాపన జరిగిన సంవత్సరం?

**Ans:** 1945

iii. 1919 లో జరిగిన సంఘటనలు ఏవి?

**Ans:** వర్సయిల్స్ ఒప్పందం, నానాజాతి సమితి ఏర్పాటు


iv. కమ్యూనిస్టు విప్లవం సంభవించిన సంవత్సరం?

**Ans:** 1917

VIZIANAGARAM

*14. క్రింద ఇవ్వబడిన బార్ గ్రాఫ్ ను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*

గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ




*1880-1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)*

i. ఈ గ్రాఫ్ ఏ కాలానికి సంబంధించినది?

**Ans:** 1880-1914

ii. 1910 లో ఆయుధాలపై పెట్టిన మొత్తం ఖర్చు ఎంత?

**Ans:** 288 మిలియన్ పౌండ్లు

iii. ఆయుధాలపై పెట్టిన ఖర్చులో ఎలాంటి మార్పులు వచ్చాయి?


**Ans:** దశాబ్దానికి దశాబ్దానికి ఖర్చు పెరిగింది

iv. ఈ గ్రాఫ్ ఏ దేశాల సైనిక ఖర్చును తెలియజేస్తుంది?

**Ans:** జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్

*15. క్రింద ఇవ్వబడిన పట్టికను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*

కాల పట్టిక-I




i. రష్యాలో భూముల ఏకీకరణ ఎవరు కాలంలో జరిగింది?

**Ans:** స్టాలిన్

ii. రక్తసిక్త ఆదివారం చోటుచేసుకున్న దేశం ఏది?

**Ans:** రష్యా


iii. రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ ఏర్పాటు ఎప్పుడు జరిగింది?

**Ans:** 1898

iv. కొమిన్ టర్న్ ఏర్పాటు ఏ సిద్ధాంత ప్రాతిపదికన జరిగింది?

**Ans:** కమ్యూనిజం

16. క్రింద ఇవ్వబడిన పట్టికను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




i. వైమర్ గణతంత్రం ఏర్పడిన దేశం ఏది?

**Ans:** జర్మనీ

ii. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం?

**Ans:** పోలెండ్ పై జర్మనీ దండెత్తడం

iii. 1941 లో జరిగిన రెండు సంఘటనలను రాయండి?

**Ans:** యు.ఎస్.ఎస్.ఆర్ పై జర్మనీ దండెత్తడం, యూదుల పై సామూహిక హత్యాకాండ

iv. హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ కావటం ఏ సంవత్సరంలో జరిగింది?

**Ans:** జనవరి 30, 1933

17. క్రింద ఇవ్వబడిన బార్ గ్రాఫ్ ను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

i. రాజ్యాంగం ఎప్పుడు అమలులోకి వచ్చింది?

**Ans:** జనవరి 26, 1950

ii. ఎక్కువ రాజ్యాంగ సవరణలు ఏ ప్రధాన మంత్రి కాలంలో జరిగాయి?


**Ans:** ఇందిరా గాంధీ

iii. తక్కువ రాజ్యాంగ సవరణలు జరిగిన కాలం?

**Ans:** 1951-60

iv. 1991-2000 లో ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగాయి?

**Ans:** 16




రేఖాచిత్రం 1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.

www.bestsocialteacher.com

*18. క్రింద ఇవ్వబడిన "పై చార్ట్" ను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*




i. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ కాలము? **Ans:** 1996-1998


ii. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ కు నాయకత్వం వహించిన పార్టీ? **Ans:** భారతీయ జనతా పార్టీ

iii. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతునిచ్చిన పార్టీలు? **Ans:** సిపిఎం, సిపిఐ, బిజెపి

iv. సంకీర్ణ ప్రభుత్వం అనగానేమి?

**Ans:** ఒకటి కంటే ఎక్కువ పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి, ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని సంకీర్ణ ప్రభుత్వం అందురు.

*19. క్రింద ఇవ్వబడిన "పట్టిక" ను చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.*






www.bestsocialteacher.com

www.bestsocialteacher.com

| | | |
|---|---|---|
| i. | బాబ్రి మసీద్ కూల్చివేత నాటి ప్రధానమంత్రి ఎవరు? | **Ans:** శ్రీ పి.వి. నరసింగరావు |
| ii. | మండల కమీషన్ సిఫార్సులను అమలుచేసిన ప్రధానమంత్రి? | **Ans:** శ్రీ వి.పి.సింగ్ |
| iii. | ఆపరేషన్ బ్లూ స్టార్ ఏ సంవత్సరంలో చోటుచేసుకుంది? | **Ans:** 1984 |
| iv. | రామజన్మ భూమి రథయాత్రను నిర్వహించినది? | **Ans:** ఎల్.కె.అద్వాని |

## చిత్రాలు



ఎరిక్ హాబ్స్‌బామ్




చిత్రం 16.3 :సుభాష్ చంద్ర బోస్




చిత్రం 17.4 : డా॥ బి.ఆర్. అంబేద్కర్



చిత్రం 19.2 : మొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రియైన మొరార్జీ దేశాయి



చిత్రం 18.4 : లాల్ బహదూర్ శాస్త్రి



చిత్రం 19.1 : భారత 6వ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి



చిత్రం 18.5 : ఇందిరా గాంధి



చిత్రం 19.5 : రాజీవ్ గాంధీ




చిత్రం 13.1: అంతర్జాతీయ మహిళల ఓటు హక్కు ఉద్యమ సంస్థ లోగో, ఇది 1914లో ఏర్పడింది.



www.bestsocialteacher.com



చిత్రం 19.7: వి.పి. సింగ్



చిత్రం 19.8: పి.వి. నరసింహా రావు




చిత్రం 19.10: ఎ.బి. వాజ్‌పేయి



చిత్రం 20.2 : ఐక్యరాజ్య సమితి లోగో



చిత్రం 19.9 : హెచ్.డి. దేవెగౌడ



చిత్రం 19.3 : ఎన్.టి. రామారావు

## నినాదాలు

### 1. నీటి సంరక్షణ

1. ఇంటింటా ఇంకుడు గుంత - భవిష్యత్తుకు నిశ్చింత
2. చుక్క నీటి పొదుపు – భవిష్యత్తుకు మదుపు
3. నీరు ఉంటే ఏదైనా సజీవం – లేదంటే సమస్త ప్రపంచం నిర్జీవం
4. ప్రతి నీటి బొట్టు – ప్రగతికి మెట్టు

### 2. లింగ వివక్షత

1. అమ్మాయైనా, అబ్బాయైనా – ఆదరించు సమంగా ఎవరినైనా
2. అమ్మాయిల పట్ల ఎందుకు కక్ష – వాళ్ళే మీకు రక్ష

### 3. పర్యావరణ పరిరక్షణ

1. ప్రతి ఒక్కరి కర్తవ్యం – పర్యావరణ పరిశుభ్రం
2. ప్రతి జీవినీ బతకనిద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం
3. ప్లాస్టిక్ ని మానేస్తే చాలు – అదే పర్యావరణానికి మేలు

### 4. వాతావరణ కాలుష్యం

1. కాలుష్యాన్ని నివారించు - కలకాలం జీవించు
2. వాహన వినియోగం తగ్గించు – వాతావరణాన్ని పరిరక్షించు
3. ప్లాస్టిక్ ని విడనాడుదాం – కాలుష్యాన్ని అరికడదాం

### 5. బాలికా విద్య

1. బాలికల చదువు – భావి తరానికి మదుపు
2. బాలికల చదువు – బంగారు భవిష్యత్తుకు మదుపు
3. ఆడపిల్లల చదువు – అంధ విశ్వాసాలకు అదుపు
4. చదువుకున్న ఆడపిల్లలు – నవ సమాజ స్థాపకులు

### 6. ఆహార భద్రత

1. అందరికీ ఆహారం – అభివృద్ధికి అవసరం
2. ఆహార భద్రత – ఆరోగ్యానికి భద్రత
3. సరసమైన ధరలకు ఆహారం – సమాజ శ్రేయస్సుకు శుభప్రదం
4. అందుబాటులో ఆహారం – కరువులకు కళ్ళెం

### 7. శక్తి వనరుల పొదుపు

1. శక్తి వనరులను పొదుపు చేస్తే – వాటిని ఉత్పత్తి చేసినట్లే
2. ప్రకృతి వనరుల పొదుపు - ప్రగతికి మదుపు

**8. భూగోళం వేడెక్కటాన్ని నివారించడం**

1. చెట్లను పెంచండి దండిగ – ఏసిలు ఎందుకు దండగ.

2. చెట్లను పెంచండి – భూమిని కాపాడండి

3. రసాయనిక వ్యవసాయం వద్దు – సేంద్రియ వ్యవసాయం ముద్దు

4. వ్యక్తిగత వాహనం లో ప్రయాణం కన్నా – ప్రజా రవాణా వాహనంలో ప్రయాణం మిన్న

**7. జనాభా నియంత్రణ**

1. చిన్న కుటుంబం – చింతలు లేని కుటుంబం

2. అధిక సంతానం – అనర్థాలకు మూలం

3. పెద్ద కుటుంబం – పేద కుటుంబం

4. ఒకరు లేదా ఇద్దరు చాలు – దేశానికి కలుగును మేలు

**8. శాంతి యొక్క ఆవశ్యకత (యుద్ధ నివారణ)**

1. యుద్ధాన్ని ద్వేషిద్దాం – శాంతిని ప్రేమిద్దాం

2. యుద్ధం వినాశనం – శాంతం వికాసం

3. యుద్ధం వద్దు – శాంతియే ముద్దు

4. యుద్దానికెందుకు తొందర – చర్చలు జరుపు ముందర

5. రాక్షసుల ఆయుధం యుద్ధం – రక్షకుల ఆయుధం శాంతి


6. ప్రాణాలు తీసే ఆయుధాల కన్నా – శాంతిని పెంచే చర్చలు మిన్న

DCEB VIZIANAGARAM

## ముఖ్యమైన పదవులు - వ్యక్తులు

- భారత రాష్ట్రపతి – శ్రీ రాం బాధ్ కోవింద్
- భారత ఉపరాష్ట్రపతి – శ్రీ ఎం. వెంకయ్య నాయుడు
- ప్రధానమంత్రి – శ్రీ నరేంద్ర మోది
- భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ – శ్రీ సుశీల్ చంద్ర
- RBI గవర్నర్ – శ్రీ శక్తి కాంత్ దాస్
- NITI Ayog చైర్మన్ – శ్రీ ప్రధాన మంత్రి (నరేంద్ర మోది)
- NITI Ayog వైస్ చైర్మన్ – శ్రీ రాజీవ్ కుమార్
- UNO సెక్రటరీ జనరల్ – శ్రీ అంటోనియా గెటరెస్
- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి – శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి
- ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ – శ్రీ బిస్వ భూషన్ హరిచందన్
- ఆంధ్ర ప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి ( విద్యాశాఖా మంత్రి) – శ్రీ ఆది మూలపు సురేష్
- భారత మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి ( విద్యాశాఖా మంత్రి) – శ్రీ ధర్మేంద్ర ప్రధాన్




www.bestsocialteacher.com